నమస్తే తెలంగాణ

పెద్దపల్లి

వాతావరణం
గరిష్ఠం 29.8°
కనిష్ఠం 12.5°

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntpdpl.com పేజీలు : 16

2

సీతతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి

- చివరి ఆయకట్టుకూ నీరందించాలి
- ఎస్సారెస్పీ సీఈతో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



రెండు వేల క్యూసెక్కులు విడుదల చేయాలి

- కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో సరికొత్తగా మెనూ
- రోజుకు ఐదు సార్లు బలవర్ధక ఆహారం
- వారంలో రెండ్రోజులు మాంసాహారం
- 15వస్తువులతో నేరుగా కాస్మొటిక్స్ కిట్స్
- జిల్లాలో 1857 విద్యార్థినులకు ప్రయోజనం

13



కడుపు నిండా తిండి..

బాలికా విద్యకు రాష్ట్ర సర్కారు మరింత ప్రోత్సాహం



బాలికా విద్యను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర సర్కారు, కస్తూర్బా, మోడల్ స్కూళ్ల విద్యార్థినులకు బలవర్ధక ఆహారం అందిస్తున్నది. ఇన్నాళ్లూ అందించిన మెనూను సరికొత్తగా మార్చి, రోజుకు ఐదుసార్లు పౌష్టికాహారం, వారంలో రెండ్రోజులు మాంసాహారం పెడుతున్నది. 15 రకాల వస్తువులతో కాస్మొటిక్ కిట్‌ను సైతం ఇస్తున్నది. ఈ నెల ఒకటి నుంచే అమలు చేస్తుండగా, జిల్లాలో 1857 మందికి ప్రయోజనం కలుగుతున్నది. - పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ



..లోపలి పేజీల్లో

పూలే చిత్రపటానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే పుట్ట మధు

పూలెకు ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా వేడుకలు
- రామగుండంలో స్వేరోస్ విద్యార్థుల భారీ ర్యాలీ
- మంథనిలో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్ట మధు

రైతుల సంక్షేమమే లక్ష్యం

- 24గంటల విద్యుత్ సరఫరా వరం
- డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అధికారి వెంకట్‌రాంరెడ్డి
- గట్టెపల్లిలో పాలీహౌస్ పరిశీలన

16

నిలువ నీడ లేదు.. తాగేందుకు నీళ్లు లేవు..

జిల్లాలోని రైల్వేస్టేషన్లలో సమస్యల తిష్ట

- కనీస సౌకర్యాలు కరువు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టని రైల్వే అధికారులు

ఓదెల: రైల్వే స్టేషన్‌లో కుర్చీలు లేకపోవడంతో కింద కూర్చున్న మహిళలు



.. 11లో

ముమ్మరంగా జరుగుతున్న ఈఎస్‌పీ ఎరక్షన్ పనులు



- దూకుడు పెంచిన ఎన్టీపీసీ
- షెడ్యూల్ ప్రకారం పనులు, ఇప్పటికే 30శాతం పూర్తి
- నిర్మాణంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం
- రక్షణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం
- తాజాగా 'బాయిలర్ ఎరక్షన్' ప్రారంభం
- 2019 అక్టోబర్ నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యం

..మధ్యపేజీలో

శరవేగంగా.. 'టీఎస్‌టీపీపీ'

రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ కోసం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు' నిర్మాణం స్పీడందుకుంది. ₹10,598.98కోట్ల భారీ వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కేంద్రాన్ని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ సందర్శించడం మరింత ప్రాధాన్యత సంతరించుకున్నది. ఇప్పటికే 30శాతం పనులు చకచకా పూర్తికాగా, తాజాగా బాయిలర్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టును వీలైనంత పూర్తిచేయడమే లక్ష్యంగా నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూనే, ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నది. - జ్యోతినగర్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య
- ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

పెద్దపల్లిటౌన్ : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఐబీ అతిథి గృహంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జన్మదిన కేక్‌ను చైర్మన్ కట్ చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, నేటి మహిళలు సావిత్రిబాయిపూలే భావజాలాన్ని పునికిపుచ్చుకొని సమస్యలను ఎదిరించి పోరాడాలని సూచించారు. అనంతరం పలురంగాల్లో అవార్డులు సాధించిన వారిని చైర్మన్ సన్మానించారు. కార్యక్రమంలో రామగుండం జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి శ్రీమాన్, నాయకులు బండి స్వప్న, శ్యామల, బూతగడ్డ పద్మ, విజయ, మమత, శోభారెడ్డి, బాపయ్య, సదానందం, మల్లేశం, మధుకర్, శ్రీనివాస్, సురేందర్, కనుకరాజు, డొంకెన రవి, నరేంద్ర చారీ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని రంగాపూర్‌లో తెలంగాణ జాగృతి యువజన విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడ నియోజకవర్గ కన్వీనర్ గాండ్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి..

సుల్తానాబాద్ : భారతీయ సంఘ సంస్కర్త, రచయిత్రి, భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సుల్తానాబాద్‌లోని బాలుర ప్రభుత్వ పాఠశాలలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఈఓ ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ నర్సింగం, ప్రధానోపాధ్యాయురాలు ఎ.శారద, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు డి. జయపాల్‌రెడ్డి, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ రెడ్డి, యం.దామోదర్‌రెడ్డి, ఎండీ. సుభాన్, కె.రాజమల్లు, జి.రవీందర్, శైలజ, మాలతి తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లిలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ రాజయ్య

జూలపల్లి : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో బుధవారం 'జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే 187వ జయంతి పురస్కరించుకుని దళిత సంఘాల ఆధ్వర్యంలో జూలపల్లి సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య కేక్ కట్ చేశారు. ఇక్కడ నాయకులు కూసుకుంట్ల రవీందర్‌రెడ్డి, పాటకుల నర్సయ్య, పల్లె రాములు, మానుమండ్ల శ్రీనివాస్, అమరగాని ప్రదీప్, మేరుగు రమేశ్, మేర శ్రీనివాస్, పాటకుల మహేశ్, మామిడిపెల్లి కాంతయ్య, మద్దెల నరేశ్, కోరెపు సంపత్, నెరువట్ల దుర్గాస్వామి, ఒల్లాజి శ్రీనివాస్, అమరగాని సాయి తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ రూరల్ : గర్రెపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కల్లెపల్లి వెంకటమ్మ, సింగిల్ విండో చైర్మన్ కల్లెపల్లి జానీ, విశాంత డిప్యూటీ డీఈఓ ఆది సత్యనారాయణ, హెచ్‌ఎం తుల సుధాకర్‌రావు, ఉపాధ్యాయులు అర్చన, రమ, అనంతరెడ్డి, ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలో డీటీఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ సమ్మయ్య మాట్లాడుతూ, కుల నిర్మూలన, విద్యాభివృద్ధికి, మహిళల అభివృద్ధికి జీవిత కాలం కృషిని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, డీటీఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్‌రెడ్డి, వెంకటరమణ, శివకుమార్, రామగల్ల సురేశ్ పాల్గొన్నారు.

ధర్మారం : మండల కేంద్రంలో సావిత్రి బాయి జయంతి సాయి మణికంఠ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఇక్కడ పాఠశాల ఎండీ రమాదేవి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సల్వాజి మాధవ రావు ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించి, ఆమె సేవలను వివరించారు.

ఓదెల : మండలంలోని కొలనూర్ ఎస్సీ కాలనీ పాఠశాలలో అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు మాటూరి రత్నం ఆధ్వర్యంలో పూలే జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు తిరుమలను సన్మానించారు. ఓదెల హైస్కూల్‌లో డీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమాల్లో బండారి ఐలయ్య, మద్దెల నర్సయ్య, దొడ్డె స్వామి, సాత్తూరి రవి, చంద్రమోహన్, మధు, రత్నయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు నరహరి, రవీందర్, అక్బర్, రాజయ్య, ఓంకార్, రమేశ్ పాల్గొన్నారు.



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న జాగృతి నాయకులు



జూలపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు



ధర్మారంలో కేక్ కట్ చేస్తున్న మణికంఠ పాఠశాల ఎండీ రమాదేవి

దివ్యాంగులకు సామగ్రి అందజేత



దివ్యాంగులకు సామగ్రి అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

పెద్దపల్లి టౌన్ : పట్టణంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో నేనున్నా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వాటర్ బాటిళ్లు, జగ్గులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేనున్నా సేవా సమితి నిర్వాహకులు నరేశ్ చైతన్య, బి.శ్రావణ్, ఆశ్రమ నిర్వాహకులు స్ఫూర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దళిత నాయకులు

జూలపల్లి : మహారాష్ట్రలో ఇటీవల జరిగిన శౌర్య దివాస్ వేడుకల్లో జరిగిన దాడుల్లో ఇద్దరు దళితులు మృతి చెందగా, బుధవారం రాత్రి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో దళిత సంఘాల నాయకులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. దుండగుల దాడుల్లో అసువులు బాసిన ఇద్దరు దళితుల ఆత్మ శాంతించాలని వారు ఆకాంక్షించారు. ఇక్కడ నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, ఎదుళ్ల కనుకయ్య, మామిడిపల్లి కాంతయ్య, మల్లారపు నర్సయ్య, దుర్గాస్వామి, మల్యాల కొమురయ్య, చీదురు శ్రీనివాస్, చంద్రయ్య, వడ్లూరి చంద్రమౌళి, కొమ్ము రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

సుల్తానాబాద్ రూరల్ : మండలంలోని కనుకుల గ్రామానికి చెందిన కసిరెడ్డి భూమక్క(103) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. దాదాపు మూడు తరాలను చూసిన భూమక్క కొంత కాలంగా అనారోగ్యానికి గురై మృతిచెందింది. భూమక్కకు ముగ్గురు బిడ్డలు, ఒక కొడుకు ఉన్నారు.



భూమక్క (ఫైల్)

అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

ఓదెల : మండలంలోని ఇందుర్తి గ్రామ ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాసాల కుమారస్వామి(42) బుధవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారస్వామి కొంత కాలంగా అనారోగ్యం బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందుతున్నాడు. మృతునికి భార్య పద్మ, కొడుకు, కూతురు ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన కుమారస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎఫ్ఏల సంఘ నాయకులు రెడ్డి నవీన్‌కుమార్, మల్లయ్య, శ్రీనివాస్, ప్రసాద్ కోరారు. మృతుడి కుటుంబాన్ని ఎంపీపీ గట్టు రమాదేవి, సర్పంచ్ పరిపాటి మహేందర్‌రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



కుమారస్వామి (ఫైల్)

దొంగతనంపై విచారణ

జూలపల్లి : మండల కేంద్రానికి చెందిన నాడెం కొమురయ్య ఇంట్లో గతేడాది డిసెంబర్ 29న గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడగా, బుధవారం సుల్తానాబాద్ సీఐ రాములు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కొమురయ్య ఇంట్లో పట్టపగలు దొంగలు బీరువా తెరిచి నాలుగు తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లారు. దీంతో కొమురయ్య కొడుకు శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో సీఐతోపాటు, జూలపల్లి ఎస్ఐ దేవేందర్ కలిసి ఇంటి పరిసరాలు, ఇనుప బీరువాను నిశితంగా వివరాలను తెలుసుకున్నారు.

శ్రీనివాస్ ఎన్నికపై హర్షం

సుల్తానాబాద్ రూరల్ : సిద్దిపేటకు చెందిన ఎర్రోల్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించడంపై టీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాదాసి సంజీవ్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారుని సీఎం కేసీఆర్ గుర్తించడం అభినందనీయమన్నారు. అలాగే, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం రైతుల పక్షాన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

సినిమాలు

పెద్దపల్లి

శ్రీనివాస	ఎంసీఏ
సంగీత	హలో

గోదావరిఖని

రాజేశ్	మహానుభావుడు
శ్రీనివాస	టైగర్
న్యూ అశోక	ఎంసీఏ
ఊర్వశి	హలో

కమాన్‌పూర్

వెంకటేశ్వర	హలో

డప్పు కళాకారులకు దుస్తుల అందజేత

సుల్తానాబాద్ : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన సరస్వతీ డప్పు కళాకారుల బృందానికి బుధవారం స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అందించిన దుస్తువులు, గజ్జెలను ఎంపీపీ రాజేశ్వరి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వపరంగానే కాకుండా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తన సొంత ఖర్చులతో కళాకారులను ప్రోత్సహిస్తున్నారనీ, అన్ని వర్గాల శ్రేయస్సును ఆకాంక్షించే ఎమ్మెల్యే దాసరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బాలాజీరావు, బుర్ర శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, తిప్పారపు దయాకర్, పెద్దన్న పల్లా సురేశ్, రాజన్న, పోచ మల్లు తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు దుస్తులు అందజేస్తున్న ఎంపీపీ, టీఆర్ఎస్ నాయకులు



అశోక్‌ను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి మండలంలో పెద్దకల్వలలోని మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల విభాగాధిపతి వి.అశోక్‌కుమార్ డాక్టరేట్ పురస్కారం అందుకున్న సందర్భంగా బుధవారం కళాశాల ఆవరణలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అశోక్‌కుమార్‌కు డాక్టరేట్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, ఏఓ నరేశ్, హెచ్ఓడీలు సదానందం, రవీందర్, జయంత్‌రెడ్డి, శ్రీనివాస్, అధ్యాపకులు వంశీ, ఇజాజ్ ఖాన్, జహీరొద్దీన్, ఉపేందర్, కృష్ణశ్రీకాంత్, మనోజ్‌కుమార్, శ్రీధర్, మాలశ్రీ, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

- పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకుడు రాజేశంగౌడ్
- జిల్లాలో పర్యటించిన బృందం సభ్యులు
- పలు పాఠశాలల తనిఖీ



పెద్దపల్లిలో రికార్డులను తనిఖీ చేస్తున్న రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బోధన చేయాలని పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులు రాజేశంగౌడ్ సూచించారు. రాష్ట్రస్థాయి పరిశీలక బృందం నియోజకవర్గంలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల్లోని స్కూళ్లను బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకుడు రాజేశంగౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం కోసం ఉపాధ్యాయులు నిరంతరం సాధకులుగా పనిచేసి కొత్త ఆలోచనలతో విద్యార్థుల మేధస్సు పెంచాలన్నారు. ముందుగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అనంతరం సుల్తానాబాద్ మండలంలోని కేజీవీబీ, మాడల్ స్కూళ్లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి, విద్యా బోధన పద్ధతులపై ఉపాధ్యాయులు, విద్యార్థులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు తీసుకుంటున్న చొరవ, విద్యార్థులకు బోధన విషయాల భారంపై నేరుగా అడిగి తెలుసుకున్నారు. నిరంతరం విద్యార్థులపై ఉపాధ్యాయుల పర్యావేక్షణతో ఉన్నత చదువు నేర్పించాలని పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి వేణుమనోహర్, సీఆర్పీ వెంకటేశంగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

జూలపల్లి : పెద్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో బుధవారం రాష్ట్ర ప్రత్యేక పరిశీలన బృందం సభ్యులు ఎన్. సుదర్శన్, జీ. మల్లేశం పరిశీలించారు. గతేడాది ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 3ఆర్ విధానం అమలు గురించి చర్యలు తీసుకుంటున్నది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యా ప్రగతికి సంబంధించి రికార్డులు, రిజిష్టర్లు తనిఖీ చేశారు. తర్వాత ఉపాధ్యాయుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. గత ఆరు నెలలుగా ఉపాధ్యాయులు బోధనేతర పనులు నిర్వహించారో తెల్సుకుని వివరాలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో బోధన పట్ల అంకితమవ్వడానికి తీసుకోవల్సిన చర్యల్లో భాగంగా పాఠశాలలను పర్యవేక్షిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు అనితాకుమారి, సీఆర్పీలు రవీందర్, సతీశ్ ఉన్నారు.

ధర్మారం : మండల పరిధిలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మారంలోని కేజీబీవీ పాఠశాల, దొంగతుర్తి, ప్రకాశ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర పరిశీలకుడు మనోహర చారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల త్రీఆర్స్ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రగతి నివేదికలను ఆయన పరిశీలించారు. నిరంతర సమగ్ర మూల్యాంకన విధానంలోని ఫార్మేటివ్ నిర్వహణతో క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అభిప్రాయాలను రాష్ట్ర పరిశీలకుడు తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల్లో త్రీఆర్స్ నిర్వహణపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆర్‌పీలు నూతి మల్లన్న, గన్నమనేని సంపత్ రావు, సీఆర్‌పీ కొడారి అయిలయ్య, నంది మేడారం, జడ్పీ హెచ్‌ఎం ఉమర్ అలీ, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మీ, హెచ్‌ఎం లోక రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశ్‌నగర్ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారి



పెద్దాపూర్ పాఠశాలలో తనిఖీ చేస్తున్న అధికారులు

ఒడిస్సా కార్మికులకు దుప్పట్ల అందజేత



కార్మికులకు దుప్పట్లను అందజేస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

పెద్దపల్లి, నమస్తే తెలంగాణ : పెద్దపల్లి లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్, ప్రముఖ డాక్టర్ టి.వెంకటేశ్వర్‌రావు మనుమరాలు దోహిత మొదటి పుట్టిన రోజు పురస్కరించుకుని బుధవారం ఒడిస్సా కార్మికులకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. వలస కార్మికులకు చలిపంజా నుంచి రక్షించేందుకు తన మనవరాలు పుట్టిన రోజు గుర్తుగా 100మంది కార్మికులకు దుప్పట్లను అందించినట్లు తెలిపారు. ఆయన వెంట సుభాష్ నర్సింగ్ హోం సిబ్బంది ఉన్నారు.

ఓటరు నమోదు చేసుకోవాలి

- జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో పద్మయ్య

పెద్దపల్లిటౌన్ : జిల్లాలో యువత ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి డీఆర్వో పద్మయ్య ప్రకటనలో సూచించారు. 01-01-2000న జన్మించి, జనవరి 1, 2018 నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తులను అధికారులు గుర్తించి వారిని ఓటరుగా నమోదు చేసుకునే చూడాలన్నారు. ఓటర్లుగా నమోదైన వారిని ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవం నాడు సన్మానించి వారికి ఓటరు గుర్తింపు కార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 01-01-2000 నాడు జన్మించిన యువతీ, యువకులు నిర్ణీత ఫారం-6 నమూనాలో నిర్ధారిత వయస్సును సూచించే ధృవపత్రంతో పాటు స్థానిక ధృవపత్రాలను సంబంధిత బూత్ అధికారికి లేదా తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయంలో అందజేయాలన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో కూడా తమ దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. అందుకు www. ceotelangana.nic.in వెబ్‌సైట్లో దరఖాస్తును అప్‌లోడ్ చేయాలని సూచించారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి

- డీపీఓ సుదర్శన్

జూలపల్లి : స్థానిక పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి వేముల సుదర్శన్ సూచించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి బుధవారం సాయంత్రం వచ్చిన ఆయన మాట్లాడారు. ప్రజలు గ్రామ పంచాయతీలకు ఇంటి పన్నులు గడువులో 100 శాతం చెల్లించేలా కృషి చేయాలన్నారు. ఇక్కడ ఎంపీడీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య ఉన్నారు.

జిల్లా వాసికి సాహిత్యశ్రీ పురస్కారం



సాదిఖ్ పాషా

పెద్దపల్లిటౌన్ : జిల్లా కేంద్రానికి చెందిన షేక్ సాదిఖ్‌పాషా హిందిలో సాహిత్యశ్రీ పురస్కారానికి ఎంపిక య్యారు. అంతర్జాతీయ సేవాసంస్థాన్, అఖిల భారతీయ హిందీ సంస్థాన్‌చే ప్రతి సంవత్సరం ఈ సాహిత్య పురస్కారం హిందిలో అత్యంత సేవలు అందించిన వారికి ఇవ్వడం జరుగుతుంది. 2017 సంవత్సరానికి గాను నాసిర శర్మ సాహిత్యంలో సామాజిక చైతన్యం అనే అంశంపై శోధకార్యం పూర్తి చేసినందుకు ఈ అవార్డును షేక్ సాదిఖ్‌కు అందిస్తున్నారు. అవార్డు అందుకోనున్న షేక్ సాధిఖ్‌ను పెద్దపల్లికి చెందిన ముజాహిద్ అలీ, మజహర్, అశ్వాఖ్ అహ్మద్, ఇంతియాజ్ అలీ, మజహర్‌అలీ, పాషా, సలీం, సమియుల్లాఖాన్, సయిద్, ఇజాజ్ అహ్మద్ అభినందించారు.

ఘనంగా దీపోత్సవం



దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ధర్మారం : మండలం కేంద్రంలోని శ్రీరామాలయంలో బుధవారం తెల్లవారు జామున దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ ఉత్సవాన్ని ఆలయ కమిటీ ధర్మకర్త పూస్కూరు పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో పెద్ద సంఖ్యలో దీపాలను మహిళలు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఐటీఐ అభ్యర్థులకు ఉద్యోగ మేళా

కలెక్టరేట్ : పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులకు ఈ నెల 5న స్థానిక ఐటీఐ ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహాచారీ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ ఆదర్శ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేసీబీ ఇండియా లిమిటెడ్(ఎంజిబి మోటార్స్) సౌజన్యంలో ఐటీఐ అభ్యర్థులకు అప్రెంటిషిప్, ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్, సీఓఈ, ఆటోమొబైల్ ట్రేడ్‌లలో ఉత్తీర్ణులైన వారు ఈజాబ్‌మేళాకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లు, రెండు పాస్‌పోర్ట్ ఫొటోలతో ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ ఐటీఐలో హాజరుకావాలన్నారు.

ధర్మారం ఎంపీడీఓగా రాధ



ధర్మారం : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గంభీరం రాధ నియమితులయ్యారు. 2016లో జరిగిన గ్రూపు -1 పరీక్షల్లో రాధ ఎంపికవగా, ఆమెను ఎంపీడీఓగా నియమిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాధకు ధర్మారం మండల ఎంపీడీఓగా పోస్టింగ్ ఇస్తూ కరీంనగర్ జిల్లా పరిషత్ జడ్పీ సీఈఓ పద్మజ రాణి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఆమె బుధవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ చంద్ర ప్రకాశ్‌కు రిపోర్ట్ చేశారు.

చెక్కు అందజేత

కాల్వశ్రీరాంపూర్ : గుడుంబా ఆధారిత కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే పునరావాస పథకంలో భాగంగా మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన ఎండీ ఫతేమహ్మద్‌కు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ. 2 లక్షల చెక్కును బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పోలు సురేశ్ అందజేశారు. గుడుంబా ఆధారిత కుటుంబమైన ఫతేమహ్మద్‌కు ఎక్సైజ్ శాఖ ద్వారా మటన్ షాప్ నిర్వహణకు డబ్బు మంజూరైనట్లు ఆయన చెప్పారు. ఇక్కడ ఎక్సైజ్ ఎస్ఐ విజేందర్, సిబ్బంది ఉన్నారు.

బాధితునికి చెక్కు అందజేస్తున్న ఎంపీడీఓ



సావిత్రిబాయి సేవలు మరువలేనివి

- డీఈఓ వెంకటేశ్వర్‌రావు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



ఎంఈఓ కవితను సన్మానిస్తున్న డీఈఓ, ఎంపీపీ

పెద్దపల్లి రూరల్ : విద్య ద్వారానే స్త్రీకి విముక్తి సాధ్యమని నమ్మిన భారత సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచత సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని డీఈఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ సందనవేన సునీత పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించినంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సావిత్రి బాయి జయంతి రోజున ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. మహిళల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా వ్యవహరించారని, బాలికల చదువుకోసం మొట్టమొదటగా పాఠశాలను ప్రారంభించిన మహోన్నతమైన మహిళ అని కొనియాడారు. ఈ తర్వాత జిల్లాలో 34 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులును తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మీసాల మల్లిక్, ఇమ్మిడిశెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శులు నెల్లి సంపత్‌కుమార్, మోతిలాల్, జీసీడీసీ పద్మ, పరీక్షల విభాగం అధికారి హన్మంతు, ఎంఈఓ డానియల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలపై శ్రద్ధ చూపాలి



పిల్లలకు బహుమతులు ఇస్తున్న డీఈఓ వెంకటేశ్వరరావు

పెద్దపల్లి రూరల్ : ప్రత్యేక అవసరాల పిల్లలపై శ్రద్ధ చూపించాలని డీఈఓ వెంకటేశ్వర్‌రావు సూచించారు. స్థానిక భవిత కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు సర్వశిక్ష అభియాన్ ద్వారా అందిస్తున్న సదుపాయాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మిగతా పిల్లలకు మాదిరిగానే ప్రత్యేక అవసరాల పిల్లలకు సమానమైన విద్య అందించడానికి కృషి చేస్తుందన్నారు. అలాంటి పిల్లల తల్లిదండ్రులు బాధపడకుండా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అనుభవించుకుని వారిని చదివించాలని సూచించారు. అంతకుముందు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఇక్కడ డీసీజీఈ హన్మంతు, సీపీఓ రవీందర్, ఎస్ఓ వెంకటనారాయణ, సెక్టోరల్ అధికారులు మధు, పద్మ, ఐఈఆర్టీలు లకన్‌బాబు, సంధ్యారాణి తదితరులున్నారు.

Who is sitting opposite to F ?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత
Bank Specialist Officers Exam Special

Model Paper

Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.

A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old (d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

The new director of SFIO is ?

Current Affairs

1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver



c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HEALTH CARE REAL ESTATE TO-LET BUSINESS OFFER EDUCATION

WANTED

jobs Apply Now!

★ఇంట్లో గ్యాస్ వాడే ప్రతి కుటుంబం పెట్టుబడి లేకుండా వారం వారం 10 వేలు ఆదాయం జీవితాంతం పొందే అవకాశం. స్త్రీలు, LIC, సహారా ఏజెంట్స్, నిరుద్యోగులు, నెట్‌వర్క్ లీడర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్,స్టూడెంట్స్. సంప్ర|| సెల్:9553727831,9533722921
NTK-191486

★జాబ్ గ్యారంటీ: మీ జిల్లాలలో నూతనంగా ప్రారంభించిన కం||లో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడర్స్, ఇన్‌చార్జ్‌స్, జీ: 18,000/- - 24,000/- రూం+భో|| ఫ్రీ Age: 18-35, 5th - డిగ్రీ. Ph: 9703417043/ 8367642170
NT-180

★ Hydలోని ప్రముఖ స్టార్ హోటల్స్‌కై హౌస్ కీపింగ్ బాయ్స్ & కిచెన్ క్లీనింగ్ బాయ్స్ వెంటనే కా||. జీ|| 9500/- / 8గం||, 26 రోజులు, రూం+భోజనం కల్పించబడును. Ph: 7093153181, 9573531688.
NT-8773

★ఆరోగ్యం మరియు ఆదాయం కావాలనుకొనే వారికి నేచురల్ & కెమికల్ ఫ్రీ అలోవెర (కలబంద) ప్రొడక్ట్స్ కంపెనీలో డిస్ట్రిబ్యూటర్‌గా గొప్ప అవకాశం. (నో ఇన్‌వెస్ట్‌మెంట్) Ph: 9010680555.
NT-197081

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్ / జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG-10606

ASTROLOTY

★కాల సర్ప, కుజ ఇతర గ్రహ దోషాలు మీజాతకంలో ఉన్నట్లయితే తెలియజేస్తూ ఉచితంగా గ్రహ కుండలి పంపగలరు. మీపేరు పుట్టిన తేది సమయం తెలుపగలరు. సంప్ర|| సెల్ : 9247131753, 9110726586 watsapp
NTK-191324

★ఓంశక్తి జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమపెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి, మనశ్శాంతి లక్ష్మిశాంతి, ఏ చెడు ప్రయోగాలకైన పరిష్కారం చూపబడును. Ph: 9848455863
NT-195332

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189828

JOB'S APPLY NOW

★JSR Group Sun City యాదగిరిగుట్ట WGL హైవేలోని వెంచర్‌లలో ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ M/F కావలెను. Age 25 above జీతం+ కమీషన్+ఇన్‌సెంటివ్స్. సం|| 7794003727.
NTK-180399

ఉద్యోగ అవకాశాలు

★Govt(R) సంస్థనందు మీ జిల్లామండలాల్లో పర్మినెంట్‌గా ఉద్యోగాలు చేయుటకు స్త్రీ/పు. కావలెను. అ: 10th, ITI, డిగ్రీ, వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శార్వాణి గ్రూప్స్, HNK, Wgl. Cell: 8790340182
NTW-187456

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
FOR SALE
EDUCATION
TO-LET
HEALTH CARE
REAL ESTATE
AUTO MOBILES
BUSINESS OFFER

4 లైన్ల ప్రకటన కేవలం 150/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 40/- మాత్రమే
3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...
9182 777 571
9182 777 194



పట్నాలు వేస్తున్న భక్తులు



కోడె మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మల్లన్న ఆలయం.. భక్తజన శోభితం

ఓదెల : మల్లికార్జునస్వామి ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. సమ్మక్క–సారలమ్మ జాతర సమీపిస్తుండడంతో పెద్ద సంఖ్యలో భక్తులు మల్లన్న స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తున్నారు. వివిధ దూర ప్రాంతాల నుంచి భక్తుల ఉదయం వరకే ఆలయానికి చేరుకున్నారు. స్వామి వారికి పట్నాలు వేసి, కోడెలను కట్టెసి, స్వామి వారికి బెల్లన్నం వండి బోనంతో మొక్కులు చెల్లించుకున్నారు. పిల్ల, పాపలతో తమ కుటుంబాన్ని చల్లంగా చూడాలని వేడుకున్నారు. కాగా, పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రాగా, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

రేపు హుండీల లెక్కింపు...

మల్లికార్జునస్వామి ఆలయంలోని హుండీలను ఈ నెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు లెక్కించడం జరుగుతుందని ఈఓ మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తేదీన హుండీలను విప్పాల్సి ఉన్నా, అనివార్య కారణాల చేత వాయిదా వేసినట్లు చెప్పారు.

పవన్ కళ్యాణ్‌తో దాసరి...



శుభాకాంక్షలు తెలుపుకుంటున్న పవన్‌కళ్యాణ్, మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ప్రముఖ సినీ నటుడు పవన్‌కళ్యాణ్ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హైదరాబాద్‌లో బుధవారం ఒక కార్యక్రమంలో అనుకోకుండా ఎదురుపడ్డ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, సినీనటుడు పవన్‌కళ్యాన్ ఒకరినొకరు పలకరించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చైర్మన్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్



మున్సిపల్ చైర్మన్‌తో మున్సిపల్ కమిషనర్, మేనేజర్

పెద్దపల్లిటౌన్ : పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన గంజ్ శ్రీనివాసన్ బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మిర్యాలగూడ మున్సిపాల్టీలో మేనేజర్‌గా పనిచేసిన శ్రీనివాసన్ పదోన్నతిపై పెద్దపల్లి కమిషనర్‌గా వచ్చారు. ఆయన మంగళవారం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో పెద్దపల్లి మున్సిపాల్టీ మేనేజర్ నయింషా ఖాద్రితో కలిసి చైర్మన్‌ను కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజయ్య మాట్లాడుతూ, కొత్తగా కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

'తపస్' డైరీ ఆవిష్కరించిన డీఈఓ

పెద్దపల్లిటౌన్ : జిల్లా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డైరీని బుధవారం స్థానిక డీఈఓ కార్యాలయ ఆవరణలో డీఈఓ వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుకోడంతో పాటు విద్యార్థులలో దేశభక్తి సేవాభావం పెంపొందించడంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బొట్ల రామస్వామి, గన్నమనేని రంగారావు, కార్యదర్శి పాకాల విజయేందర్‌రెడ్డి, నాయకులు ఎరవెల్లి విఠల్‌రావు, దానాలకోట సుధాకర్, వర్మ, అనిల్, మునికుమార్, నాయకులు రాజేందర్ ఉన్నారు.

24 గంటల విద్యుత్‌పై సీఎంకు కృతజ్ఞతలు

■ మండల సమావేశంలో సభ్యుల హర్షం

సుల్తానాబాద్ : దేశ చరిత్రలోనే 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఎంపీపీ పారుపెల్లి రాజేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. సుల్తానాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజేశ్వరి మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో ఘననీయమైన అభివృద్ధి సాధిస్తూ, సమస్యలు లేని రాష్ట్రంగా సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. యాసంగి పంటకు కాల్వల ద్వారా నీరందంచేందుకు అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమనీ, రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలనీ, చివరి కాల్వ వరకు నీరందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అనంతరం అన్ని శాఖల సంబంధించిన నివేదికలను పలువురు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ వైద్యశాఖలో నిధుల దుర్వినియోగంపై గర్రెపల్లి సింగిల్‌విండో చైర్మన్ కల్లెపల్లి జాని వైద్యాధికారులను ప్రశ్నించారు. దీనిపై వైద్యాధికారులు స్పందిస్తూ, నిధుల దుర్వినియోగంలో బాధ్యులను ముగ్గురిని ఇప్పటికే సస్పెండ్ చేశామనీ, విచారణ కొనసాగుతుందన్నారు. సమావేశంలో జడ్పీటీసీ ఊట్ల రమావరప్రసాద్, తహసీల్దార్ రజిత, డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్‌కుమార్, ఎంపీడీఓ వినోద్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీ, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పారుపెల్లి రాజేశ్వరి

విద్యుత్ రెవెన్యూ కార్యాలయం ప్రారంభం

సుల్తానాబాద్ : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం సుల్తానాబాద్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని ట్రాన్స్‌కో ఎస్ఈ సతీశ్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుల్తానాబాద్, కాట్నపల్లి, పొత్కపల్లి, ఓదెల, శ్రీరాంపూర్ సెక్షన్లకు సంబంధించిన విద్యుత్ రెవెన్యూ బిల్లులు చెల్లిస్తారనీ, బిల్లుల హెచ్చు తగ్గుల విషయంలో ఉన్న సమస్యల పరిష్కారానికి సుల్తానాబాద్ వేదికైందన్నారు. ఈ సెక్షన్‌లకు చెందిన వినియోగదారులు ఇకపై పెద్దపల్లికి వెళ్లాల్సిన పనిలేదనీ, ఈ అవకాశాన్ని వినియోగదారుల ఉపయోగించుకోవాలన్నారు. ఇక్కడ ఎస్ఈ బి.శ్రీనివాస్, ఎస్ఎఒ తిరుపతి, ఏఓ లక్ష్మణ్, డీఈ పెద్దపల్లి సంపత్‌రెడ్డి, ఏఏఓ సత్యనారాయణ, ఏడీఈ శ్రీనివాస్, జేఏఓలు బి.శ్రీనివాస్, బి.గంగాజల్, ఎస్.మహేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ట్రాన్స్‌కో ఎస్ఈ సతీశ్‌కుమార్

రేపటి మహాగర్జనకు తరలి రావాలి

ధర్మారం : శంషాబాద్ ప్రాంతంలోని ఆర్‌బీ నగర్‌లో ఈ నెల 5న నిర్వహించే మత్స్యకార మహాగర్జనకు పెద్ద సంఖ్యలో కుల బాంధవులు తరలి రావాలని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల రాజేశం పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ధర్మారం మండల కేంద్రంలో పలువురు సంఘ నాయకులతో కలిసి మహా గర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బొల్లారపు రమేశ్, ఉపాధ్యక్షుడు పిట్టల లక్ష్మణ్, ఎంపెల్లి ప్రకాశ్, సహాయ కార్యదర్శి రేండ్ల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- ఎమ్మెల్యే పుట్ట మధు
- ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని, నమస్తే తెలంగాణ: సమ సమాజ స్థాపన కోసం, ఇల్లాలు చదువుకుంటేనే ఇంటికి వెలుగు ఉంటుందని గుర్తించి తొలి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి సావిత్రిబాయి పూలే చదువుల తల్లిగా నిలిచారని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మంథనిలోని టీఆర్ఎస్ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు సామాజికంగా అభివృద్ధి చెందేందుకు సావిత్రిబాయి ఎంతగానో కృషి చేశారన్నారు. భర్త చూపిన సామాజిక స్ఫూర్తితోనే ఆమె మహిళా లోకానికి వెలుగును తీసుకువచ్చారని కొనియాడారు. సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని కూడా త్వరలో మంథనిలో ఆవిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీ ఏగోళపు కమల, పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బిట్టు శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్ పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహేశ్, సీనియర్ ఉపాధ్యాయులు మహేశ్వర్‌రావు, రాంచంద్రరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ గౌతమ్, ఉపాధ్యాయులు రవీందర్, మురళి, ప్రసాద్, నవీన్, శ్రీనివాస్, రాజకుమార్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, అజీంఖాన్, సెగ్గం రాజేషం, మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీష్, మంథని ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు లైశెట్టి రాజు, ఆకుల శ్రీనివాస్, భీముని వెంకటస్వామి, లింగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాసిపేట బాపు, సది, మంథని శ్రీనివాస్, మాచిడి రాము, వంశీ, బయ్య శ్రీకాంత్, అంకూస్, బాబా, నజీర్,కొమురోజు రాము, టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఇక్కడ రహోత్తం రెడ్డి, బూడిద గణేష్, ఎన్. కవిత, స్వరూప, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపక బృందం రఘువాచారి, మనోహర్, జ్యోతి, శైలజలతో పాటు పలువురు ఉన్నారు.

రైతుల వివరాలను నమోదు చేయాలి



కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా సహకార అధికారి చంద్రప్రకాశ్

మంథని రూరల్: ప్రతి కొనుగోలు కేంద్రాల్లో తప్పకుండా రైతుల పేర్లను ట్యాబ్‌లలో నమోదు చేయాలని జిల్లా సహకార అధికారి చంద్రప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగెపల్లి, వెంకటాపూర్, మల్లారం, ఆరెంద గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 8లక్షల 55వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. దీనికి గాను 135.39కోట్ల రైతులకు అందజేసినట్లు తెలిపారు. మొత్తం ధాన్యాన్ని 20వేల 567మంది రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాగా ఇంకా 21 సెంటర్లలో ధాన్యం కొనుగోలు జరుగుతుందని వారం రోజుల్లో మొత్తం కొనుగోలు పూర్తి అవుతుందన్నారు. జిల్లాలో 135 సెంటర్ల ద్వారా ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాంను ఆయన పరిశీలించారు. సంఘానికి సంబంధించి ఆరెంద గ్రామంలోని సర్వే నెంబర్ 529సీ లో 14 గుంటల భూమిలో రాష్ట్రీయ కృషి వికాస్ ద్వారా డ్రైషెడ్‌లకు రూ. 27లక్షలు, కవర్ షెడ్లకు రూ. 8లక్షలతో ప్రతి పాదనలు పంపగా స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. ఆయన వెంట జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్, ప్యాడి పర్యవేక్షణ అధికారి బూస రవి, డైరెక్టర్లు కొండ మహేందర్, కాసిపేట సాంబయ్య, బిబ్బర కిషన్, సర్పంచులు మానెం విస్సన్న, సంఘం సీఈఓ బొద్దుల సమ్మయ్య ఉన్నారు.


లబ్ధిదారులను ఎంపిక చేయండి



కలెక్టర్ జారీ చేసిన లేఖను గౌడ సోదరులకు ఇస్తున్న నాయకులు

మంథని, నమస్తే తెలంగాణ: మంథని పట్టణంలోని సర్వే నెంబర్ 13లో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేయాలని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన విజ్ఞప్తి మేరకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలని మంథని తహసీల్దార్‌కు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సదరు లేఖను టీఆర్ఎస్ నాయకుడు ఏగోళపు శంకర్‌గౌడ్ బుధవారం స్థానిక గౌడ సంఘం కార్యాలయం వద్ద మంథని గౌడ సోదరులకు అందజేశారు. అదే విధంగా మంథని మండలంలోని నాగెపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 83/ఏ1లో 46డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలకు సైతం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించాలని ఆ లేఖలో కోరారు. ఇండ్ల మంజూరుకు సిఫారసు చేసిన ఎమ్మెల్యే పుట్ట మధుకు గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతు ఆత్మహత్య



లింగయ్య మృతదేహం

రామగిరి : కల్వచర్ల పంచాయతీ పరిధి లోంకకేశారం గ్రామంలో చెల్కల లింగయ్య (35) అనే రైతు అప్పుల బాధతో బుధవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లిలోని ప్రైవేట్ దవాఖానకు తరిలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. అతడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహన్ని పోస్ట్‌మార్టం కోసం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరిలించినట్లు ఎస్ఐ శంకరయ్య వివరించారు.

సమస్యల పరిష్కార బాధ్యత నాదే

- ప్రాజెక్టులపై ప్రతిపక్షాల దుష్ప్రచారం
- ఎమ్మెల్యే పుట్ట మధు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

కమాన్‌పూర్: నియోజకవర్గంలో ఎవరికి కష్టమొచ్చినా తనకు చెప్పుకోవచ్చనీ, ప్రజల సమస్యలు సరిష్కరించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. 'మన ఊరు – మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగాంగా కమాన్‌పూర్ ఉమ్మడి మండంలోని కన్నాల, జీడీ నగర్, రాణాపూర్, కమాన్‌పూర్, జూలపల్లి, ముల్కలపల్లి గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాట్లాడారు. ఏదో పేరు తెచ్చుకోవడం కోసం ఈ కార్యక్రమం చేపట్టడంలేదనీ, పేద బిడ్డినైనా ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన మీ రుణం తీర్చుకోవడం కోసమే 'మన ఊరు – మన ఎమ్మెల్యే కార్యక్రమం' ద్వారా మరోమారు మీ చెంతకు రావడం జరిగిదన్నారు. ప్రజల జీవన స్థితిగతులు, సమస్యలు, వసతులు తెలుకొని వాటిని పరిష్కరించడమే ధ్యేయమన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. రాజకీయంగా ప్రయోజనం పొందాలనే ప్రతిపక్షాల పార్టీలకు చెందిన కొందరు నాయకులు అర్థం లేకుండా అడ్డదిడ్డంగా పిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు. ప్రాజెక్టులు నిర్మిస్తే ఆ ప్రాంతంలోని భూములకు సాగు నీరివ్వరంటూ దుష్ప్రచారం చేయడం వారి అవివేకతనానికి నిదర్శనమన్నారు. అలాగే కుల, చేతి వృత్తుల వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అర్హులకు సంక్షేమ ఫలాలను అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఏడు సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు సేవా కర్యాక్రమాలను చేపట్టడం జరగుతుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం కన్నాలలో రూ, 1.20 కోట్ల నిధులతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను, కమాన్‌పూర్ మండల కేంద్రంలో న్నత పాఠశాలలో నిర్మించిన కిచెన్‌షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇనగంటి ప్రేమలత, జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, సర్పంచ్ కొంతం సత్యనారాయణ, ఎంపీటీసీ దేవి స్రవంతి, టీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, నాయకులు ఇనగంటి రామారావు, పిట్ల గోపాల్, ఇనగంటి భాస్కర్‌రావు, పూదరి సత్యనారాయణగౌడ్, ఆడెపు శ్రీనివాస్, తాటికొండ శంకర్, గుర్రం లక్ష్మీమల్లు, ఆడెపు రమేశ్, తొగరి తిరుపతి, దేవి లక్ష్మీ నర్సయ్య, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, జంగిలి కుమార్ యాదవ్, గోస్కుల జగన్‌యాదవ్, అథిక్, ఖాదర్‌పాషా, బూస తిరుపతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహం



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని, నమస్తే తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులను అనేక రకాలుగా ప్రోత్సహిస్తున్నదని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ నిధులతో బుధవారం విహారయాత్రకు వెళ్తుండగా వారి యాత్రను ఎమ్మెల్యే మధు జెండా ఊపి ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేశాయనీ తెలంగాణ సర్కారు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలను బలోపేతం చేసే విధంగా చర్యలు చేపట్టిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం విహార యాత్రలకు వెళ్లి చరిత్రను, విజ్ఞానాన్ని ఆకలింపు చేసుకొని భవిష్యత్తుకు అనువదిం చుకోవాలనే ప్రతీ ఒక్క విద్యార్థికి రూ. 200 చొప్పున ఖర్చు చేసి విహార యాత్రలకు తీసుకువెళ్తున్నదన్నారు. మంథని ఎంపీపీ ఏగోళపు కమల, టీఆర్ఎస్ నాయకులు ఏగోళపు శంక ర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, ప్రధానోపాధాయుడు భూషన్‌రావు, పీఈటీ బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంత ఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్‌పై కేసు

రామగిరి : పన్నూర్‌కు చెందిన గందం సత్యనారాయణపై దాడి చేసిన ఘటనలో ఆయన సోదరులైన విశ్రాంత ఎస్ఐ గందం రామ్‌నారాయణ, హెడ్ కానిస్టేబుల్ గందం లక్ష్మీనారాయణపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకరయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. అన్నదమ్ములైన వీరు ముగ్గురి మధ్య భూ వివాదం ఉంది. దాని పరిష్కారం కోసం గ్రామానికి వచ్చిన రామ్‌నారాయణ, లక్ష్మీనారాయణ సత్యనారాయణను కొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

మంథని రూరల్: ఎక్లాస్‌పూర్ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిని మంథని పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఈ మేరకు మంథని ఎస్ఐ ఉపేందర్ రావు వివరాలు వెల్లడించారు. చెనూరి అశోక్, కంబంపెల్లి బానయ్య, కన్నూరి పోషం, వేముల సత్తయ్య, మంథన రవి, పెంటపర్తి రాజును అదుపులోకి తీసుకుని వీరి వద్ద నుంచి రూ. 4820 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

మహిళ పై దాడి

ముత్తారం: అడవిశ్రీరాంపూర్‌లో బుధవారం మహిళపై ఒకరు దాడిచేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కందికట్ల ప్రమీళకు అదే గ్రామానికి చెందిన రాంరాజయ్యకు మధ్య భూవివాదం జరుగుతున్నది. దీంతో గ్రామస్తుల సమక్షంలో నిర్వహించిన పంచాయితీలో ప్రమీళకు రాజయ్యతో వాగ్వాదం జరిగింది. దీంతో రాజయ్య గ్రామస్తుల సమక్షంలోనే ప్రమీళపై దాడి చేశాడు. దీంతో ఆమె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు స్థానికులు తెలిపారు.

గ్రామ సభలు

ముత్తారం:

మైదంబండ, పోతారం, ఓడేడు, అడవిశ్రీరాంపూర్‌లో బుధవారం రెవెన్యూ అధికారులు భూరికార్డుల ప్రక్షాళన గ్రామ సభలను నిర్వహించారు. తహసీల్దార్ పుష్పలత మాట్లాడుతూ.. కొత్త పహాణీ, 1–బీలను పంచాయతీల వద్ద ఉంచుతామనీ రైతులు వాటిని చూసుకొని ఆక్షేపణలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే విచారణ చేసి సవరణ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓలు షరీఫ్, వెంకటరమణ, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు



అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు







కరీంనగర్ నగర ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం నగరపాలక సంస్థ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నది. ఇందులో భాగంగా నగరంలోని అన్ని పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నది. మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు చేయనుండగా అంబేద్కర్ స్టేడియంలో త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. - కార్పొరేషన్, నమస్తే తెలంగాణ

- మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు
- పైలెట్ ప్రాజెక్టుగా అంబేద్కర్ స్టేడియం
- ఇప్పటికే వచ్చిన పరికరాలు
- త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు



నగరంలో ఉదయం పూట వాకింగ్, జాగింగ్‌కు వచ్చే ప్రాంతాలను గుర్తించి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని గత నెలలో నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ బల్దియా అధికారులకు సూచించారు. ఈ మేరకు వారు ఆయా ప్రాంతాల్లో మొదటి విడతలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. వీటి వల్ల నగర ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించినట్లవుతుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ జిమ్‌లలో శారీరకంగా చేపట్టే ఎక్సర్‌సైజులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ వస్తువులను ఎవరైనా వినియోగించుకునేందుకు వీలుంటుంది.

మొదట పది ప్రాంతాల్లో..

ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసేందుకు మొదటి విడతగా నగరంలోని 10 పార్కు స్థలాలు ఏంపిక చేశారు. ఇందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ఇప్పటికే పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మేయర్ వెల్లడించారు. వీటి వినియోగంపై స్థానికుల అభిప్రాయం మేరకు మిగిలిన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతగా ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల, కశ్మీర్‌గడ్డ, హౌసింగ్‌బోర్డుకాలనీ, అలకాపురికాలనీ, విద్యానగర్, జ్యోతినగర్ ప్రాంతాల్లో సుమారు రూ.5.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు.

సాధారణ ప్రజలకు అందుబాటులో..

ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు జిమ్‌లకు వెళ్లే స్థోమత లేని వారికి ఈ ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వీటి వల్ల యువతతో పాటు పెద్దలు కూడా సాధారణ ఎక్సర్‌సైజులు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. వాకింగ్, జాగింగ్ చేసే ప్రాంతాల్లో వీటి కోసం కొంత స్థలం కేటాయించుకొని ఏర్పాటు చేయనున్నారు. అయితే వీటి పర్యవేక్షణపై దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా జిమ్ పరికరాలు కూడా అందరూ వినియోగించుకునే ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

మంచి అవకాశం



ప్రభుత్వ స్థలాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగపడతాయి. వేల రూపాయలు వెచ్చించి జిమ్‌లకు వెళ్లలేని వారికి ఒక మంచి అవకాశం. భారీ పరికరాలు ఏర్పాటు చేయకున్నా సాధారణంగా వినియోగించుకునే వాటిని ఏర్పాటు చేయడం వల్ల శారీరకంగా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. - ప్రవీణ్

పర్యవేక్షణ ఉండాలి



పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం. అయితే వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సామగ్రి చెడిపోకుండా చూసుకోవడం, ఎవరూ ఎత్తుకెళ్లకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలి. ఓపెన్ జిమ్‌లు సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. - రామారావు

యువతకు ఎంతో ఉపయోగం



ఈ ఓపెన్ జిమ్‌లు పేద, సాధారణ యువతకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. శారీరకంగా బలంగా ఉండేందకు ఉపయోగపడతాయి. అన్ని పార్కుల్లో కూడా ఏర్పాటు చేయడంతో పాటు ఆయా కాలనీ వాసుల అభిప్రాయాలు తీసుకొని వారి అవసరాల మేరకు ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. - నారాయణరెడ్డి

శరవేగంగా.. 'టీఎస్‌టీపీపీ'

- దూకుడు పెంచిన ఎన్టీపీసీ
- షెడ్యూల్ ప్రకారం పనులు, ఇప్పటికే 30శాతం పూర్తి
- నిర్మాణంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం
- రక్షణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం
- తాజాగా 'బాయిలర్ ఎరక్షన్' ప్రారంభం
- 2019 అక్టోబర్‌నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యం



ప్రాజెక్టు మ్యాపును పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

జ్యోతినగర్: రామగుండం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం' పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇది పూర్తయితే ఇప్పటికే 2600 మెగావాట్ల విద్యుదుత్పత్తితో దక్షిణభారత వెలుగుల దివ్వెగా కాంతులీనుతున్న సంస్థ ఖ్యాతి మరింత పెరుగనున్నది. ఈ క్రమంలో 2019 అక్టోబర్ నాటికి ఉత్పత్తి దశలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీపీసీ ముందుకుసాగుతున్నది. నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ షెడ్యూల్ ప్రకారం పనులు చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం 2016 జనవరి 29 జీరో తేదీగా మొదలుకాగా, ఇప్పటివరకు 30శాతం మేర పూర్తయింది. ఆయా విభాగాల్లో సివిల్ పనులు చివరి దశకు చేరుకోగా, ప్రస్తుతం ప్రధాన పనులు మొదలయ్యాయి. ఇటీవల జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా ఈ ప్రాజెక్టును సందర్శించడంతో మరింత వేగవంతమయ్యాయి. ప్రధానమైన టర్బన్ జనరేటర్, స్టీమ్ జనరేటర్ నిర్మాణ పనులు అవార్డు పొందిన బీహెచ్‌ఈఎల్, అల్‌స్టోం కంపెనీలు ఫౌండేషన్‌లో ఇప్పటికే కాంక్రీట్ పనులు పూర్తిచేశాయి.

బాయిలర్ పనులకు శ్రీకారం..

నేలబారు పునాది, పిల్లర్లు తదితర పనులు పూర్తికావడంతో రెండు యూనిట్లకు సంబంధించిన బాయిలర్లు నెలకొల్పేందుకు ఎన్టీపీసీ అధికారులు ఇటీవల భూమి పూజ చేశారు. ఇప్పటికే టర్బన్ జనరేటర్‌కు స్ప్రింగ్‌లను అమర్చిన అధికారులు మరో పక్క ఐడీ ఫ్యాన్ నిర్మాణం, ఈఎస్‌పీ ఎరక్షన్, బాయిలర్ కాంక్రీట్ పనులు పూర్తి కావడంతో ప్రధాన బాయిలర్ నెలకొల్పే పనులకు శ్రీకారం చుట్టారు. మరో పక్క బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంటు(బీఓపీ)తోపాటు మూడో దశ పనులు సీహెచ్‌పీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు(డబ్ల్యూటీపీ), డీఎం ప్లాంటుతో పాటు తదితర పనులను టాటా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వేగంగా చేస్తున్నది. ఈ క్రమంలో కీలక స్టీమ్ జనరేటర్ బాయిలర్ నెలకొల్పేందుకు చేపట్టిన పనులను ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబె ఇటీవల ప్రారంభించారు.



పూర్తయిన ఐడీ ఫ్యాన్ సివిల్ పనులు



స్టీమ్ జనరేటర్(బయిలర్) ఫస్ట్ కాలమ్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ ఈడీ పూజలు

ప్రాజెక్టు మైలు రాయి

ఆంధ్రప్రదేశ్ చట్టం ప్రకారం తెలంగాణకు కేటాయించిన 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఫేస్-1 కింద 1600 మెగావాట్ల యూనిట్ల నిర్మాణానికి 2015, మే23న అభిప్రాయ సేకరణ జరిగింది. ఇక్కడ విద్యుదుత్పత్తికి కావాల్సిన బొగ్గు దిగుమతి కోసం ఒడిషాలోని మందాకిని'బి' కోల్ మైన్ నుంచి 2015 సెప్టెంబర్‌లో అనుమతి వచ్చింది. ఇక అదే ఏడాది అక్టోబర్‌లో ప్రాజెక్టుకు కావాల్సిన నీటిని స్థానిక ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తరలించేందుకు ఒప్పందం జరిగింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి 2016, జనవరి18న తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థతో ఒప్పందం కుదిరింది. నిర్మాణానికి 2016 జనవరి 20న పర్యావరణ అనుమతులు రాగా, అదే ఏడాది అదే నెల 29 జీరో తేదీగా ఎన్టీపీసీ అధికారులు నిర్ణయించారు. ఇక చివరగా 2016 అక్టోబర్7న ప్రధాని మోదీ హైదరాబాద్ నుంచి రిమోట్ ద్వారా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

పనులను వేగవంతంగా చేస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యం అదే సమయంలో భద్రతా నియమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు ప్రాజెక్టులోని ఒక్కో పని ప్రాంతంలో ఒక సేఫ్టీ ఆఫీసర్ చొప్పున ఆయా ప్రాంతాల్లో రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే, కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల నుంచి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. రక్షణ నియమాలు పాటించాలని సూచిస్తూ ప్రతి రోజూ తెలంగాణ సైట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని సురక్ష కేంద్రంలో ప్రాజెక్టు ఏజెన్సీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తూ, హెల్మెట్, బూట్లు, చేతి బ్లౌజ్‌లు, మాస్కులు అందజేసి విధులకు పంపుతున్నారు.

కూరగాయలు C/O తిమ్మాపూర్



ఫెన్సింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న బీర



డ్రిప్ ద్వారా సాగవుతున్న మిర్చి

- కొత్త పద్ధతులతో లాభాల బాట
- సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు
- ఆదర్శంగా నిలుస్తున్న రైతులు

తీరొక్క కూరగాయల పంటలకు కేరాఫ్‌గా నిలుస్తున్నది తిమ్మాపూర్ గ్రామం. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ.. సరి కొత్త పద్ధతులతో సాగు చేస్తూ.. సేంద్రియ ఎరువులు వాడుతూ.. అధిక దిగుబడులు సాధిస్తున్నారు ఈ గ్రామ రైతులు. - తిమ్మాపూర్ రూరల్



మార్కెట్‌కు తరలించడానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు

సాగవుతున్న దొండ



మారుతున్న కాలానికనుగుణంగా వ్యవసాయంలో సాగు విధానాన్ని మార్చుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు తిమ్మాపూర్ గ్రామ రైతులు. మెట్ట ప్రాంతం కావడంతో నీటి వృథా కాకుండా డ్రిప్‌తో పాటూ మల్చింగ్ విధానంలో సేంద్రియ ఎరువులు వాడుతూ కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. పెన్సింగ్ విధానంలో తీగ జాతులు వేస్తున్నారు. సాంప్రదాయ పంటలకు ఎకరాకు వాడే నీటిని డ్రిప్ ద్వారా నాలుగెకరాల్లో కూరగాయలు పండించవచ్చని చెబుతున్నారు.

ఒక్కో రైతు.. ఒక శాస్త్రవేత్త

గ్రామంలోని రైతులు కూరగాయల పంటలపై పూర్తి అనుభవం సాధించారు. పంటకు ఏదైనా వ్యాధి సోకినపుడు ఆ వైరస్ గురించి క్షుణ్ణంగా పరిశీలన చేస్తారు. ఏ మందులను పిచికారి చేస్తే నయమవుతాయో, పంటల దిగుబడి ఎలా పెరుగుతుందో? అనే అంశాలు వారికి వారే పరిశోధన చేసుకుంటూ శాస్త్రవేత్తలుగా మారుతున్నారు. కూరగాయలు ఏ సమయంలో పండిస్తే మార్కెట్లో వాటికి డిమాండ్ ఉంటుందో? అవగాహన కలిగి ఉంటారు. పురుగుల మందులు కాకుండా వారు స్వయంగా తయారు చేసుకున్న మందులను పిచికారి చేసుకుంటూ పంటలను సంరక్షించుకుంటున్నారు. మందులకు ఎక్కువ పెట్టుబడులు కాకుండా ఉండడంతో పాటూ భూమిని కాలుష్యం, రసాయనాల భారి నుంచి రక్షించుకుంటున్నారు.

350 ఎకరాల్లో సాగు

తిమ్మాపూర్‌లో 350 ఎకరాల్లో రైతులు కూరగాయలు పండిస్తున్నారు. ఎక్కువగా టమాట, మిర్చి, క్యాబేజీ, వంకాయ, బబ్బెర, తీగజాతులైన బీర, దొండ, సోర, కాకర సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.20వేల వరకు పెట్టుబడి పెడుతూ, వ్యవసాయ, ఉద్యనవన శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తున్నారు. సాగులో మెలకువలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పండించిన కూరగాయలను కరీంనగర్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

పట్టభద్రులే..రైతులు

మండలంలో కూరగాయల సాగు చేసేవారు అధికంగా పట్టభద్రులైన యువకులే. ఉన్నత చదువులకు వెళ్తూనే ఖాళీ సమయాలల్లో తమ పొలాల్లో పనులను చేసుకుంటున్నారు. సాంప్రదాయంగా వస్తున్న కూరగాయల పంటలను చూస్తూ పెరిగి, ఇప్పుడు సరికొత్త సాంకేతిక పద్ధతులతో సాగు చేస్తున్నారు.

కూలీలకు చేతినిండా పని

చాలా గ్రామాల్లో కేవలం వరి నాట్లు, కలుపులున్నప్పుడే కూలీలకు పని ఉంటుంది. మిగిలిన రోజుల్లో ఇతర గ్రామాలకు వలస వెళ్లడం లేదా ప్రభుత్వం కల్పించే ఉపాధి పనికి వెళ్లడం కనిపిస్తుంది. కానీ తిమ్మాపూర్‌లో మాత్రం అందుకు భిన్నంగా కూలీలకు ఏడాదిపాటూ పని దొరుకుతుంది. అందరూ ఎక్కువగా కూరగాయ పంటలే సాగు చేస్తుండడంతో మొక్కలు నాటిన నాటి నుంచి కాత అయిపోయే దాక ఏదో ఒక విధంగా పని దొరుకుతుంది. ఇతర గ్రామాల నుంచి కూడా అప్పుడప్పుడు కూలీలు వస్తుంటారు. కూరగాయలను తరలించడానికి ఆటోలు, ట్రాలీల నిర్వాహకులకు గిరాకీ లభిస్తుంది.



బీర తోటను పరిశీలిస్తున్న రైతులు



డ్రిప్ ద్వారా సాగు చేస్తున్న టమాట

చాలా కాలం నుంచి సాగుచేస్తున్నా



నేను నాకున్న భూమిలో చాలా కాలం నుంచి కూరగాయలు సాగుచేస్తున్నా. ఏ కాలంలో ఏ పంట వేయాలో?, ఏ కూరగాయలు వేస్తే మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందో? ముందే ఊహించి ప్రణాళిక ప్రకారం వేస్తున్నా. దీంతో చాలా వరకు నష్టపోయే పరిస్థితి ఉండదు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులపై అందరమూ దృష్టి సారిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా సాగు చేస్తే కూరగాయలలో మంచి లాభాలు పొందవచ్చు. - మాదన కొమురయ్య, రైతు

డ్రిప్‌పై జీఎస్టీ ఎత్తివేయాలి



నేను డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం వేటలో పడకుండా కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నా. అయితే డ్రిప్, ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ పన్ను విధిస్తుండడంతో రైతులు అధిక భారం మోయాల్సి వస్తున్నది. దీంతో మాలాంటి సాధరణ రైతులు పెట్టుబడి పెట్టలేక వెనకంజ వేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం పన్నును చెల్లిస్తున్నా ఇంకా 13 శాతం రైతే భరించాల్సి వస్తుంది. వీటిపై జీఎస్టీ ఎత్తి వేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. -బొర్ర అనిల్, రైతు

కొత్త పద్ధతుల్లో సాగుచేస్తున్నా



మాకున్న భూమిలో చాలా రోజులుగా కూరగాయల పంటలు సాగు చేస్తున్నా. సాంప్రదాయ పంటల కంటే కూరగాయలు పండిస్తే ఎక్కువగా లాభాలు పొందవచ్చు. వంకాయ, టమాట, క్యాబేజీ పంటలు ఎక్కువగా సాగు చేస్తాం. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు మెరుగవుతున్నాం. -వేల్పుల శ్రీనివాస్, స్థానిక రైతు

సేంద్రియ ఎరువులనే వాడుతాం



నేను నాలుగెకరాల్లో కూరగాయలే సాగు చేస్తాను. స్వయంగా తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులనే పంటలకు వాడుతాం. ఏవైనా వైరస్‌లు సోకితే చుట్టు పక్కల రైతులతో చర్చించుకుంటూ వ్యాధులకు ఎలాంటి మందులు పిచికారి చేయాలో తెలుసుకుంటాం. ఏ యే సమయాల్లో ఏ పంటలను వేయాలో ముందే ప్రణాళిక తయారు చేసుకుంటాం. - దుండె రాయమల్లు

పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు



అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు







కరీంనగర్ నగర ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం నగరపాలక సంస్థ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతున్నది. ఇందులో భాగంగా నగరంలోని అన్ని పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నది. మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు చేయనుండగా అంబేద్కర్ స్టేడియంలో త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. - కార్పొరేషన్, నమస్తే తెలంగాణ

- మొదటి విడత పది ప్రాంతాల్లో ఏర్పాటు
- పైలెట్ ప్రాజెక్టుగా అంబేద్కర్ స్టేడియం
- ఇప్పటికే వచ్చిన పరికరాలు
- త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు



నగరంలో ఉదయం పూట వాకింగ్, జాగింగ్‌కు వచ్చే ప్రాంతాలను గుర్తించి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని గత నెలలో నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ బల్దియా అధికారులకు సూచించారు. ఈ మేరకు వారు ఆయా ప్రాంతాల్లో మొదటి విడతలో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. వీటి వల్ల నగర ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించినట్లవుతుందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ జిమ్‌లలో శారీరకంగా చేపట్టే ఎక్సర్‌సైజులకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ వస్తువులను ఎవరైనా వినియోగించుకునేందుకు వీలుంటుంది.

మొదట పది ప్రాంతాల్లో..

ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసేందుకు మొదటి విడతగా నగరంలోని 10 పార్కు స్థలాలు ఏంపిక చేశారు. ఇందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ఇప్పటికే పరికరాలను ఏర్పాటు చేశారు. వీటిని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మేయర్ వెల్లడించారు. వీటి వినియోగంపై స్థానికుల అభిప్రాయం మేరకు మిగిలిన ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతగా ఎస్ఆర్ఆర్ కళాశాల, కశ్మీర్‌గడ్డ, హౌసింగ్‌బోర్డుకాలనీ, అలకాపురికాలనీ, విద్యానగర్, జ్యోతినగర్ ప్రాంతాల్లో సుమారు రూ.5.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు.

సాధారణ ప్రజలకు అందుబాటులో..

ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ముఖ్యంగా శారీరకంగా దృఢంగా ఉండేందుకు జిమ్‌లకు వెళ్లే స్థోమత లేని వారికి ఈ ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. వీటి వల్ల యువతతో పాటు పెద్దలు కూడా సాధారణ ఎక్సర్‌సైజులు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. వాకింగ్, జాగింగ్ చేసే ప్రాంతాల్లో వీటి కోసం కొంత స్థలం కేటాయించుకొని ఏర్పాటు చేయనున్నారు. అయితే వీటి పర్యవేక్షణపై దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. ముఖ్యంగా జిమ్ పరికరాలు కూడా అందరూ వినియోగించుకునే ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

మంచి అవకాశం



ప్రభుత్వ స్థలాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగపడతాయి. వేల రూపాయలు వెచ్చించి జిమ్‌లకు వెళ్లలేని వారికి ఒక మంచి అవకాశం. భారీ పరికరాలు ఏర్పాటు చేయకున్నా సాధారణంగా వినియోగించుకునే వాటిని ఏర్పాటు చేయడం వల్ల శారీరకంగా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. - ప్రవీణ్

పర్యవేక్షణ ఉండాలి



పార్కు స్థలాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం. అయితే వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. సామగ్రి చెడిపోకుండా చూసుకోవడం, ఎవరూ ఎత్తుకెళ్లకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలి. ఓపెన్ జిమ్‌లు సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. - రామారావు

యువతకు ఎంతో ఉపయోగం



ఈ ఓపెన్ జిమ్‌లు పేద, సాధారణ యువతకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. శారీరకంగా బలంగా ఉండేందకు ఉపయోగపడతాయి. అన్ని పార్కుల్లో కూడా ఏర్పాటు చేయడంతో పాటు ఆయా కాలనీ వాసుల అభిప్రాయాలు తీసుకొని వారి అవసరాల మేరకు ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. - నారాయణరెడ్డి

శరవేగంగా.. 'టీఎస్‌టీపీపీ'

- దూకుడు పెంచిన ఎన్టీపీసీ
- షెడ్యూల్ ప్రకారం పనులు, ఇప్పటికే 30శాతం పూర్తి
- నిర్మాణంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం
- రక్షణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం
- తాజాగా 'బాయిలర్ ఎరక్షన్' ప్రారంభం
- 2019 అక్టోబర్‌నాటికి అందుబాటులోకి తేవడమే లక్ష్యం



ప్రాజెక్టు మ్యాపును పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

జ్యోతినగర్: రామగుండం ఎన్టీపీసీ ప్రాంగణంలో 1600 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన 'తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం' పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇది పూర్తయితే ఇప్పటికే 2600 మెగావాట్ల విద్యుదుత్పత్తితో దక్షిణభారత వెలుగుల దివ్వెగా కాంతులీనుతున్న సంస్థ ఖ్యాతి మరింత పెరుగనున్నది. ఈ క్రమంలో 2019 అక్టోబర్ నాటికి ఉత్పత్తి దశలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీపీసీ ముందుకుసాగుతున్నది. నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ షెడ్యూల్ ప్రకారం పనులు చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం 2016 జనవరి 29 జీరో తేదీగా మొదలుకాగా, ఇప్పటివరకు 30శాతం మేర పూర్తయింది. ఆయా విభాగాల్లో సివిల్ పనులు చివరి దశకు చేరుకోగా, ప్రస్తుతం ప్రధాన పనులు మొదలయ్యాయి. ఇటీవల జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనలో భాగంగా ఈ ప్రాజెక్టును సందర్శించడంతో మరింత వేగవంతమయ్యాయి. ప్రధానమైన టర్బన్ జనరేటర్, స్టీమ్ జనరేటర్ నిర్మాణ పనులు అవార్డు పొందిన బీహెచ్ఈఎల్, అల్‌స్టోం కంపెనీలు ఫౌండేషన్‌లో ఇప్పటికే కాంక్రీట్ పనులు పూర్తిచేశాయి.

బాయిలర్ పనులకు శ్రీకారం..

నెలబారు పునాది, పిల్లర్లు తదితర పనులు పూర్తికావడంతో రెండు యూనిట్లకు సంబంధించిన బాయిలర్లు నెలకొల్పేందుకు ఎన్టీపీసీ అధికారులు ఇటీవల భూమి పూజ చేశారు. ఇప్పటికే టర్బన్ జనరేటర్‌కు స్ప్రింగ్‌లను అమర్చిన అధికారులు మరో పక్క ఐడీ ఫ్యాన్ నిర్మాణం, ఈఎస్‌పీ ఎరక్షన్, బాయిలర్ కాంక్రీట్ పనులు పూర్తి కావడంతో ప్రధాన బాయిలర్ నెలకొల్పే పనులకు శ్రీకారం చుట్టారు. మరో పక్క బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంటు(బీఓపీ)తోపాటు మూడో దశ పనులు సీహెచ్‌పీ, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు(డబ్ల్యూటీపీ), డీఎం ప్లాంటుతో పాటు తదితర పనులను టాటా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వేగంగా చేస్తున్నది. ఈ క్రమంలో కీలక స్టీమ్ జనరేటర్ బాయిలర్ నెలకొల్పేందుకు చేపట్టిన పనులను ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబె ఇటీవల ప్రారంభించారు.



పూర్తయిన ఐడీ ఫ్యాన్ సివిల్ పనులు



స్టీమ్ జనరేటర్(బాయిలర్) ఫస్ట్ కాలమ్ ఎరక్షన్ పనులకు ఎన్టీపీసీ ఈడీ పూజలు

ప్రాజెక్టు మైలు రాయి

ఆంధ్రప్రదేశ్ చట్టం ప్రకారం తెలంగాణకు కేటాయించిన 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఫేస్-1 కింద 1600 మెగావాట్ల యూనిట్ల నిర్మాణానికి 2015, మే23న అభిప్రాయ సేకరణ జరిగింది. ఇక్కడ విద్యుదుత్పత్తికి కావాల్సిన బొగ్గు దిగుమతి కోసం ఒడిషాలోని మందాకిని'బి' కోల్ మైన్ నుంచి 2015 సెప్టెంబర్‌లో అనుమతి వచ్చింది. ఇక అదే ఏడాది అక్టోబర్‌లో ప్రాజెక్టుకు కావాల్సిన నీటిని స్థానిక ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తరలించేందుకు ఒప్పందం జరిగింది. విద్యుత్ కొనుగోలుకు సంబంధించి 2016, జనవరి18న తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థతో ఒప్పందం కుదిరింది. నిర్మాణానికి 2016 జనవరి 20న పర్యావరణ అనుమతులు రాగా, అదే ఏడాది అదే నెల 29 జీరో తేదీగా ఎన్టీపీసీ అధికారులు నిర్ణయించారు. ఇక చివరగా 2016 అక్టోబర్7న ప్రధాని మోదీ హైదరాబాద్ నుంచి రిమోట్ ద్వారా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

పనులను వేగవంతంగా చేస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యం అదే సమయంలో భద్రతా నియమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు ప్రాజెక్టులోని ఒక్కో పని ప్రాంతంలో ఒక సేఫ్టీ ఆఫీసర్ చొప్పున ఆయా ప్రాంతాల్లో రక్షణ చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే, కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల నుంచి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. రక్షణ నియమాలు పాటించాలని సూచిస్తూ ప్రతి రోజూ తెలంగాణ సైట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని సురక్ష కేంద్రంలో ప్రాజెక్టు ఏజెన్సీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తూ, హెల్మెట్, బూట్లు, చేతి బ్లౌజ్‌లు, మాస్క్‌లు అందజేసి విధులకు పంపుతున్నారు.



ఫెన్సింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న బీర



డ్రిప్ ద్వారా సాగవుతున్న మిర్చి

కూరగాయలు C/O తిమ్మాపూర్

- కొత్త పద్ధతులతో లాభాల బాట
- సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు
- ఆదర్శంగా నిలుస్తున్న రైతులు

తీరొక్క కూరగాయల పంటలకు కేరాఫ్‌గా నిలుస్తున్నది తిమ్మాపూర్ గ్రామం. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ.. సరి కొత్త పద్ధతులతో సాగు చేస్తూ.. సేంద్రియ ఎరువులు వాడుతూ.. అధిక దిగుబడులు సాధిస్తున్నారు ఈ గ్రామ రైతులు. - తిమ్మాపూర్ రూరల్



మార్కెట్‌కు తరలించడానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు

సాగవుతున్న దొండ



మారుతున్న కాలానికనుగుణంగా వ్యవసాయంలో సాగు విధానాన్ని మార్చుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు తిమ్మాపూర్ గ్రామ రైతులు. మెట్ట ప్రాంతం కావడంతో నీటి వృథా కాకుండా డ్రిప్‌తో పాటూ మల్చింగ్ విధానంలో సేంద్రియ ఎరువులు వాడుతూ కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. పెన్సింగ్ విధానంలో తీగ జాతులు వేస్తున్నారు. సాంప్రదాయ పంటలకు ఎకరాకు వాడే నీటిని డ్రిప్ ద్వారా నాలుగెకరాల్లో కూరగాయలు పండించవచ్చని చెబుతున్నారు.

ఒక్కో రైతు.. ఒక శాస్త్రవేత్త

గ్రామంలోని రైతులు కూరగాయల పంటలపై పూర్తి అనుభవం సాధించారు. పంటకు ఏదైనా వ్యాధి సోకినపుడు ఆ వైరస్ గురించి క్షుణ్ణంగా పరిశీలన చేస్తారు. ఏ మందులను పిచికారి చేస్తే నయమవుతాయో, పంటల దిగుబడి ఎలా పెరుగుతుందో? అనే అంశాలు వారికి వారే పరిశోధన చేసుకుంటూ శాస్త్రవేత్తలుగా మారుతున్నారు. కూరగాయలు ఏ సమయంలో పండిస్తే మార్కెట్లో వాటికి డిమాండ్ ఉంటుందో? అవగాహన కలిగి ఉంటారు. పురుగుల మందులు కాకుండా వారు స్వయంగా తయారు చేసుకున్న మందులను పిచికారి చేసుకుంటూ పంటలను సంరక్షించుకుంటున్నారు. మందులకు ఎక్కువ పెట్టుబడులు కాకుండా ఉండడంతో పాటూ భూమిని కాలుష్యం, రసాయనాల భారి నుంచి రక్షించుకుంటున్నారు.

350 ఎకరాల్లో సాగు

తిమ్మాపూర్‌లో 350 ఎకరాల్లో రైతులు కూరగాయలు పండిస్తున్నారు. ఎక్కువగా టమాట, మిర్చి, క్యాబేజీ, వంకాయ, బబ్బెర, తీగజాతులైన బీర, దొండ, సోర, కాకర సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.20వేల వరకు పెట్టుబడి పెడుతూ, వ్యవసాయ, ఉద్యనవన శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తున్నారు. సాగులో మెలకువలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. పండించిన కూరగాయలను కరీంనగర్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.

పట్టభద్రులే..రైతులు

మండలంలో కూరగాయల సాగు చేసేవారు అధికంగా పట్టభద్రులైన యువకులే. ఉన్నత చదువులకు వెళ్తూనే ఖాళీ సమయాలల్లో తమ పొలాల్లో పనులను చేసుకుంటున్నారు. సాంప్రదాయంగా వస్తున్న కూరగాయల పంటలను చూస్తూ పెరిగి, ఇప్పుడు సరికొత్త సాంకేతిక పద్ధతులతో సాగు చేస్తున్నారు.

కూలీలకు చేతినిండా పని

చాలా గ్రామాల్లో కేవలం వరి నాట్లు, కలుపులున్నప్పుడే కూలీలకు పని ఉంటుంది. మిగిలిన రోజుల్లో ఇతర గ్రామాలకు వలస వెళ్లడం లేదా ప్రభుత్వం కల్పించే ఉపాధి పనికి వెళ్లడం కనిపిస్తుంది. కానీ తిమ్మాపూర్‌లో మాత్రం అందుకు భిన్నంగా కూలీలకు ఏడాదిపాటూ పని దొరుకుతుంది. అందరూ ఎక్కువగా కూరగాయ పంటలే సాగు చేస్తుండడంతో మొక్కలు నాటిన నాటి నుంచి కాత అయిపోయే దాక ఏదో ఒక విధంగా పని దొరుకుతుంది. ఇతర గ్రామాల నుంచి కూడా అప్పుడప్పుడు కూలీలు వస్తుంటారు. కూరగాయలను తరలించడానికి ఆటోలు, ట్రాలీల నిర్వాహకులకు గిరాకీ లభిస్తుంది.



బీర తోటను పరిశీలిస్తున్న రైతులు



డ్రిప్ ద్వారా సాగు చేస్తున్న టమాట

చాలా కాలం నుంచి సాగుచేస్తున్నా



నేను నాకున్న భూమిలో చాలా కాలం నుంచి కూరగాయలు సాగుచేస్తున్నా. ఏ కాలంలో ఏ పంట వేయాలో?, ఏ కూరగాయలు వేస్తే మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందో? ముందే ఊహించి ప్రణాళిక ప్రకారం వేస్తున్నా. దీంతో చాలా వరకు నష్టపోయే పరిస్థితి ఉండదు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులపై అందరమూ దృష్టి సారిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా సాగు చేస్తే కూరగాయలలో మంచి లాభాలు పొందవచ్చు. - మాదన కొమురయ్య, రైతు

డ్రిప్‌పై జీఎస్టీ ఎత్తివేయాలి



నేను డిగ్రీ పూర్తి చేశా. ఉద్యోగం వేటలో పడకుండా కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నా. అయితే డ్రిప్, ఇతర వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ పన్ను విధిస్తుండడంతో రైతులు అధిక భారం మోయాల్సి వస్తున్నది. దీంతో మాలాంటి సాధరణ రైతులు పెట్టుబడి పెట్టలేక వెనకంజ వేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం పన్నును చెల్లిస్తున్నా ఇంకా 13 శాతం రైతే భరించాల్సి వస్తుంది. వీటిపై జీఎస్టీ ఎత్తి వేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. -బొర్ర అనిల్, రైతు

కొత్త పద్ధతుల్లో సాగుచేస్తున్నా



మాకున్న భూమిలో చాలా రోజులుగా కూరగాయల పంటలు సాగు చేస్తున్నా. సాంప్రదాయ పంటల కంటే కూరగాయలు పండిస్తే ఎక్కువగా లాభాలు పొందవచ్చు. వంకాయ, టమాట, క్యాబేజీ పంటలు ఎక్కువగా సాగు చేస్తాం. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఎప్పటికప్పుడు మెరుగవుతున్నాం. -వేల్పుల శ్రీనివాస్, స్థానిక రైతు

సేంద్రియ ఎరువులనే వాడుతాం



నేను నాలుగెకరాల్లో కూరగాయలే సాగు చేస్తాను. స్వయంగా తయారు చేసుకున్న సేంద్రియ ఎరువులనే పంటలకు వాడుతాం. ఏవైనా వైరస్‌లు సోకితే చుట్టు పక్కల రైతులతో చర్చించుకుంటూ వ్యాధులకు ఎలాంటి మందులు పిచికారి చేయాలో తెలుసుకుంటాం. ఏ యే సమయాల్లో ఏ పంటలను వేయాలో ముందే ప్రణాళిక తయారు చేసుకుంటాం. - దుండె రాయమల్లు

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజిన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

హైదరాబాద్
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM
ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి
సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

నిలువ నీడ లేదు.. తాగేందుకు నీళ్లు లేవు..

- రైల్వేస్టేషన్లలో సమస్యల తిష్ట
- కనీస సౌకర్యాలు కరువు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టని రైల్వే అధికారులు



ఫ్లాట్ ఫాంపై పెరిగిన తుమ్మచెట్లు, గడ్డి

ఓదెల: దక్షిణ మధ్య రైల్వేలోని కాజీపేట్-సిర్పూర్ కాగజ్‌నగర్ సెక్షన్‌లోని పలు రైల్వే స్టేషన్లలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నిలువ నీడలేక.. కూర్చునే స్థలాలు సరిగా లేక ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆదాయం బాగానే ఉన్నా.. వసతులపై రైల్వే శాఖ అధికారులు దృష్టిసారించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పెద్దపల్లి జిల్లా పొత్కపల్లి నుంచి పెద్దంపేట్ దాకా 45 కిలోమీటర్లు, పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పొత్కపల్లి నుంచి బెల్లంపల్లి దాకా 74 కి.మీ దాకా రైల్వే స్టేషన్లు విస్తరించి ఉన్నాయి. ఆయా స్టేషన్లలో కనీస సౌకర్యాలు కూడా రైల్వే శాఖ కల్పించలేకపోతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కొలనూర్ రైల్వే స్టేషనే నిదర్శనం. ఈ స్టేషన్ పెద్దపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ముఖ్య కూడలిగా ఉంది. ఓదెల, పెద్దపల్లి, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ మండలాల నుంచి వేలాది మంది ప్రయాణికులు రోజూ రైళ్ల ద్వారా ప్రయాణిస్తారు.

ఆదాయం ఉన్నా..

రైల్వేకు కూడా పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతుంది. కానీ కొలనూర్ స్టేషన్‌లో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో ప్రయాణికులు తిప్పలు పడుతున్నారు. ఇక్కడి ఫ్లాట్ ఫాం అస్తవ్యస్తంగా ఉంది. ఫ్లాట్ ఫాంపై వేసిన సిమెంట్ గచ్చు పగుళ్లు బారింది. తుమ్మచెట్లు, గడ్డితో నిండిపోయి ఫ్లాట్ ఫాం మీద కూర్చునేందుకు జంకుతున్నారు. రాత్రి వేళ ఫ్లాట్ ఫాం అటవీ ప్రాంతాన్ని తలపిస్తుండడంతో విష సర్పాల బారిన పడుతామనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఫ్లాట్ ఫాంలపై ఉన్న నీడనిచ్చే చెట్లను వర్షాకాలంలో ఈదురుగాలుల కారణంగా రైల్వేకు ప్రమాదం పొంచి ఉంటుందని కొట్టేశారు. ఆ తర్వాత నీడ కోసం సరిపడా షెడ్స్ కూడా నిర్మించలేదు. ఇటీవల ప్రయాణికుల డిమాండ్‌తో నామ మాత్రంగా రేకుల షెడ్స్ నిర్మించినా, అందులో కూర్చుండేందుకు బల్లలు కూడా వేయలేదు. దీంతో మహిళలు, చంటి పిల్లల తల్లులు నేలపై కూర్చోవాల్సి వస్తుంది. కనీసం మూత్రశాలల సౌకర్యం కూడా లేదు. ఇక్కడ రైళ్ల రాకపోకలకు సంబంధించిన సమాచారం కోసం మైక్ ఏర్పాటు చేసినా కంప్యూటర్ అనౌన్స్‌మెంట్ లేదు. తాగునీటి కోసం ఫ్లాట్ ఫాంల మీద కుళాయిలు దర్శనమిస్తున్న తాగడానికి నీరు లేదు. వేసవి కాలం సమీపిస్తుండడంతో తాగునీటిపై దృష్టి పెట్టాల్సి ఉంది. రాత్రి వేళ స్టేషన్‌తో పాటు ఫ్లాట్ ఫాంలపై సరైన లైటింగ్ లేక మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని సార్లు ప్రమాదాలకు కూడా గురైన సందర్భాలు ఉన్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు.

ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని

ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి రైల్వే స్టేషన్ దాకా వేసిన తారురోడ్డు పూర్తిగా పాడైపోయింది. కంకర తేలి వాహనాలు నడవడానికి కష్టంగా మారింది. అలాగే ఆ రోడ్డుకు ఇరువైపులా తుమ్మచెట్లు పెరిగాయి. నాలుగు మండలాల ప్రజలు ఇక్కడి నుంచి ప్రయాణినిస్తుంటారు కనుక ఇక్కడ కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైల్ హాల్టింగ్ జరపాలని అనేక మార్లు ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులకు ఈ ప్రాంత ప్రజలు విజ్ఞప్తులు చేశారు. ఈ సమస్యలపై పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, రైల్వే ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



అలంకారప్రాయంగా ఉన్న తాగునీటి కుళాయిలు

ఎల్కలపల్లిలో గ్రామ సభ



సమావేశమైన గ్రామస్తులు

ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లిలో బుధవారం గ్రామసభను సర్పంచ్ పల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆమోదించారు. ప్రతి ఇంటి యజమానులు నెలకు రూ.30 నీటి పన్ను చెల్లించాలనీ, లేదంటే కనెక్షన్ తొలగిస్తామనీ, కొత్త ఇండ్లు నిర్మించుకునే ముందు గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి తీసుకోని 22 మందికి నోటీసులు జారీ చేయాలని తీర్మానించారు. అనుమతి తీసుకోని ఇండ్లను తొలగించేందుకు, 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి గ్రామంలో సైడ్ డ్రైన్ నిర్మించేందుకు తీర్మానించారు. ఇక్కడ ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, కార్యదర్శి జయరాజు, ఏఎన్‌ఎం వినోద పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

జ్యోతినగర్: టీటీఎస్‌లోని జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేసిన ఏఎస్ అరుణశ్రీ మూడు రోజుల క్రితం ఉద్యోగ విరమణ చేయగా, బుధవారం ఆ బడిలో తోటి ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత, హెచ్‌ఎం శ్రీధర్, ఓదెలు, రాజమౌళి, శంకర్, టీపీ శర్మ, ఎండీ యాసిన్ ఉన్నారు.

ఆటో యూనియన్ కార్యాలయం ప్రారంభం



ఆటో యూనియన్ కార్యవర్గం

రామగుండంరూరల్: రామగుండం మసీద్‌కార్నర్ ఆటో డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ కార్యాలయం బుధవారం ప్రారంభించారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా కౌశిక హరి, ముఖ్యసలహాదారుడిగా బాబయ్, అధ్యక్షుడిగా పాకల కొమురయ్య, ఉపాధ్యక్షుడిగా బాసిద్, ప్రధానకార్యదర్శిగా పల్లికొండ మల్లయ్య, కోశాధికారిగా రేగొండ కాంతయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మసీదు కార్నర్‌కు చెందిన సుమారు 100 ఆటోలకు చెందిన డ్రైవర్లు, యజమనులు యూనియన్‌లో సభ్యత్వం కలిగి ఉన్నారు. యూనియన్ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని యూనియన్ గౌరవ అధ్యక్షుడు కౌశిక హరి పేర్కొన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ



మహేందర్

ఫెర్టిలైజర్‌సిటీ: గోదావరిఖని వన్ టౌన్ రెండో సీఐగా మహేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2009 బ్యాచ్‌కు చెందిన మహేందర్ గతంలో ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ పరిధిలోని ఆదిలాబాద్, రామకృష్ణాపూర్, గోదావరిఖని వన్ టౌన్ ఎస్‌ఐగా పని చేశారు. ఇటీవల ఎస్‌ఐలకు లభించిన పదోన్నతుల్లో భాగంగా ఆయనను గోదావరిఖని వన్ టౌన్ రెండో సీఐగా బదిలీ చేయడంతో ఈమేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2015 నుంచి ఒకటో టౌన్‌కు రెండో సీఐగా పలువురి నియామకం జరిగినా అనివార్య కారణాలతో అమలు కాలేదు. కమిషనరేట్ ఏర్పడిన అనంతరం రెండో సీఐని నియమించడంతోపాటు పోస్టింగులు సైతం కేటాయించడంతో మహేందర్ బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారంతో శాయశక్తులా కృషి చేస్తానని మహేందర్ పేర్కొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



తెలుగు వర్షన్‌లో
సంధ్య 70ఎంఎం- ఎ/సి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00PM
సాయిపూజ 70 ఎంఎం - సూరారం 11.00, 2.00, 6.00, 9.00
సాయికృష్ణ - కరీంనగర్ సినీమ్యాక్స్ - జహీరాబాద్ గోపాలకృష్ణ - భద్రాచలం
లలిత - నిజామాబాద్ శాంతి - పాల్వంచ భవాని - కొత్తకోట
నర్తకి - ఖమ్మం పూర్ణ - కొత్తగూడెం రంగ - వనపర్తి
హిందీ వర్షన్‌లో
సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.15
మెట్రో 70 ఎంఎం - బహదుర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00
యాకుత్‌మహల్ డీలక్స్ - యాకుత్‌పుర 12.00, 3.00, 6.30, 9.30
సాయిరాజ 70 ఎంఎం - ముషీరాబాద్ 6.00, 9.00
సెన్సేషన్ ఇన్సోమియా 70 ఎంఎం - ఖైరతాబాద్ 12.00, 3.00, 7.00, 10.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జిపిఆర్-కూకట్‌పల్లి
సినీ స్క్వేర్ - ఉప్పల్
M CUBE - అత్తాపూర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
రాధిక - కాప్రా
ఎన్.టి.ఆర్. గార్డెన్స్
ఐనాక్స్ - బంజారాహిల్స్
ఐనాక్స్ MP MALL - కాచిగూడ
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీటౌన్ - మియాపూర్
పివిఆర్ - బంజారాహిల్స్
పివిఆర్ -పంజాగుట్ట
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్-కూకట్‌పల్లి
మంత్రామాల్ -అత్తాపూర్
CCPL-మల్కాజ్‌గిరి
సినీప్లానెట్ - కొంపల్లి
E4 ENTERTAINMENT THROUGH KFC ENTERTAINMENTS

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15PM
Enjoy 4k Digital projection & Dolby atmos sound System
మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15, 2.15, 6.15, 9.15
స్వప్న 70 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30, 2.30, 6.15, 9.15
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11,15, 2.15, 6.15, 9.15
విజయలక్ష్మి కాంప్లెక్స్- ఎల్బీనగర్
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11,00, 2.00, 6.00, 9.00
PVR PVR PVR PVR INOX INOX Cinepolis Cinepolis Cinepolis TIVOLI ASIAN CINEPRIDE ASIAN SHIVA GANGA ASIAN RADHIKA Cinetown ASIAN
పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్
SRI VENKATESHWARA FILMS RELEASE

బాలికపై లైంగికదాడి

■ వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్

■ ఠాణామెట్లెక్కిన బాధితురాలు ■ ఆలస్యంగా వెలుగులోకి..

సుల్తానాబాద్: మండలంలో ఓ బాలికపై ఇద్దరు యువకులు లైంగికదాడి చేసి వీడియో తీసిన ఘటన ఆలస్యంగా తెలిసింది. ఇది దాదాపు నెల రోజుల కింద జరిగినట్లు సమాచారం. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(16)పై కదంబాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు లైంగికదాడి చేసి, ఆ సమయంలో తీసిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసినట్లు సమాచారం కాగా, ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై బాధితురాలు తన కుటుంబసభ్యులతో కలిసి రెండు రోజుల కింద సుల్తానాబాద్ ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని సీఐ రాములు తెలిపారు.

SUPER HIT...నేడే చూడండి



శ్రీ మయూరి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15 | శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.00, 2.30, 6.00, 9.30 | సత్యం 70ఎంఎం - అమీర్‌పేట్ 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20, 10.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35, 1.35, 4.35 7.35, 10.35
M CUBE - అత్తాపూర్ 10.40AM,1.30PM, 4.35PM
ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 11.00, 5.00, 11.00 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 1.00
పివిఆర్ -పంజాగుట్ట 1.30PM, 7.20PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 4.30

బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.15 AM, 4.50PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 6.15, 9.15PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 11.00AM, 7.45PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.20, 4.20, 10.40PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.15AM, 7.50 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.15AM, 4.05 PM

సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 1.35, 7.30PM
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.30
మంజీరామాల్-కూకట్‌పల్లి 1.20, 7.35
CCPL-మల్కాజ్‌గిరి 1.20, 7.35
మంత్రామాల్ -అత్తాపూర్4.40, 10.05
సినీటౌన్ - మియాపూర్ 11.00, 2.30, 6.00PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 6.15
రాధిక- కాప్రా 10.30AM, 7.25PM

టివోలి - సికింద్రాబాద్ 10.45AM, 4.30PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00AM, 4.30PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30AM, 8.00PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.20, 1.25, 7.20PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40AM, 4.30PM
ఎస్2 సినిమాస్- వరంగల్
ప్రతిమా - కరీంనగర్

శ్రీరమణ కాంప్లెక్స్- అంబర్‌పేట్ 11.15AM, 2.15PM
రాఘవేంద్ర కాంప్లెక్స్- దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
సంతోష్ 70ఎంఎం- అబిడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
స్వప్న కాంప్లెక్స్- కాటేదాన్ 6.00 PM
కుమార్- కాచిగూడ 11.00, 2.00, 6.00, 9.00
లక్ష్మీ 70ఎంఎం- శంషాబాద్ 11.30, 2.30, 6.15, 9.15
అంజలి 70ఎంఎం- అబిడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
విష్ణు 70ఎంఎం- వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15

సూపర్ - బాలాపూర్ 11.00AM, 2.00PM
శ్రీదేవి 70ఎంఎం- ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
అంబ 70ఎంఎం- మెహదీపట్నం 11.30, 2.30, 6.30, 9.30
యాదగిరి - సంతోష్‌నగర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15

శ్రీదేవి 70ఎంఎం- చిలకలగూడ 11.15, 2.15, 6.15, 9.15
సాయిపూజ 70ఎంఎం- సూరారం 11.00, 2.00, 6.00, 9.00
మెట్రో 70ఎంఎం- బహదూర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00
శ్రీప్రేమ 70ఎంఎం- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి
నర్తకి 70 ఎంఎం- అల్వాల్
విజేత - బోరబండ
ఆరాధన - తార్నాక
శారద - కాప్రా
సంతోష్ - ఇబ్రహీంపట్నం

లక్ష్మణ్- వరంగల్
కిన్నెరసాని- ఖమ్మం
వెంకటసాయి- కరీంనగర్
అశోక- నిజామాబాద్
బాలాజీ- మహబూబ్‌నగర్
వెంకటేశ్వర- నల్గొండ
వెంకటేశ్వర - బాన్సువాడ
మయూరి - మంచిర్యాల
నటరాజ్ -జగిత్యాల
శాంభవి-కాజీపేట
లక్ష్మి - సిరిసిల్ల
హరిహర - జమ్మికుంట
విశ్వరూప - కొత్తగూడెం
శాంతి- పాల్వంచ
గోపాలకృష్ణ-భద్రాచలం
లలిత-ఇల్లందు

సత్యభాస్కర-మణుగూరు
బాలాజీ-దమ్మాపేట్
నరసింహ్మా-ఎన్కూర్
సాగర్ డీలక్స్-మెదక్
బాలాజీ-సిద్దిపేట
అనురాగ్-జహీరాబాద్
సంతోష్-రామాయంట్
పరమేశ్వరి-షాద్‌నగర్
రంగ-వనపర్తి
నవరంగ్-గద్వాల్
రామకృష్ణ-నాగర్‌కర్నూల్
రాఘవేంద్ర-జడ్చర్ల
అశోక-కల్వకుర్తి
వెంకట్రామ-అశ్వరావుపేట
లక్ష్మీ-అచ్చంపేట్

మహేశ్వరి-నారాయణపేట్
శ్రీదేవి-కొత్తకోట
సత్యసాయి-కొల్లాపూర్
వెంకటేశ్వర-అమన్‌గల్
శ్రీమాధవ్-ఐజా
రాఘవేంద్ర-మక్తల్
సాయికృష్ణ-కోదాడ
అలంకార్-సూర్యాపేట
రాఘవ-మిర్యాలగూడ
లక్ష్మీశ్రీనివాస-మధిర
రామకృష్ణ-నకిరేకల్
శ్రీనివాస-తాండూర్
భవాని-పరిగి
కృష్ణ కళామందిర్-జనగాం
రామ్‌రాజ్ కళామందిర్-నర్సంపేట్
శ్రీనివాస-మహబూబాబాద్
ఆనంద్-భూపాలపల్లి
అన్నపూర్ణ-చెల్పూర్

భారతీయ-వర్ధన్నపేట్
వెంకటేశ్వర-తొర్రూర్
మెహర్‌రంగ-పసర
ఎస్.ఎన్.టి.-రాయ్‌చూర్
సత్యనారాయణ-చండూర్
సాయికృష్ణ-మెట్‌పల్లి
సాయిబాబ-హుజూర్‌నగర్
శ్రీనివాస-మహబూబాబాద్
కాకతీయ-పరకాల
మణికంఠ-చేవెళ్ళ
శ్రీనివాస-నర్సాపూర్
నట్‌రాజ్-సంగారెడ్డి
వెంకటేశ్వర-నారాయణఖేడ్
అమర్-గంగావతి
వెంకటేశ్వర-మరిపెడ
శ్రీనివాస-కడ్తాల్

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

SUPER HIT... విజయవంతమైన 2వ వారం



శాంతి 70 MM A/C నారాయణగూడ 11.15, 2.15, 6.00, 9.00 PM

అర్జున్ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30 | రాజధాని కాంప్లెక్స్ -దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15 | వైజయంతి-నాచారం 11.00, 2.00, 6.00, 9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00, 2.00, 6.00, 9.00 | ప్రశాంత్ -సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00 | సత్యం - అమీర్‌పేట్ 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 10.50, 1.45, 4.40, 7.40, 10.30PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50, 1.45, 4.50, 7.40, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.50, 1.50, 4.50, 7.40, 10.30 PM
ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.30, 3.00, 8.30, 11.00 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.10, 4.30, 7.45PM
పివిఆర్ -పంజాగుట్ట 10.10, 1.35, 4.25, 5.00, 7.55, 10.50PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.10, 1.35, 4.25, 5.20, 8.10, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.00, 11.00, 12.50, 1.35, 4.25, 7.40, 8.00, 10.30, 10.50PM

శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM, 6.15PM
రాధిక- కాప్రా 1.50, 4.45, 7.40, 10.30 PM
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.30, 6.30PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 12.50, 4.50, 7.40, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 10.15, 1.15, 4.00, 7.20, 10.00PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 9.30, 12.20, 4.45, 7.40, 11.00 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.40, 12.20, 4.30, 6.40, 7.20, 9.30PM
మంత్రామాల్ -అత్తాపూర్ 9.35, 12.20, 1.35, 5.00, 7.50 PM

లక్ష్మీకళ- మూసాపేట్ 11.00, 2.15, 6.00, 9.30
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 2.00, 9.00 PM
టివోలి - సికింద్రాబాద్ 2.00, 4.45, 10.40PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30, 1.15, 4.30, 7.30, 10.15PM
సినీటౌన్ - మియాపూర్ 2.30, 6.15, 9.30PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45, 7.15, 10.15PM

సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 1.50, 4.45, 7.40, 10.25PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.20, 2.10, 5.00, 7.50, 10.40PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 1.50PM, 7.30PM, 10.20PM
ప్రతిమా - కరీంనగర్
శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.45, 1.50, 4.35,7.40, 10.20PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50, 1.45, 4.40, 7.30, 10.20

ASIAN శ్రీదేవి మాల్ – హన్మకొండ
ASIAN గీత – నిజామాబాద్
ఎస్2 సినిమాస్- వరంగల్

వరంగల్ జిల్లా
జెమిని కాంప్లెక్స్- వరంగల్
విజయ - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట్
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం జిల్లా
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గా - అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్ జిల్లా
మమత - కరీంనగర్
శ్రీరామ - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి

నటరాజ్ - హుజురాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర - కోరుట్ల

నిజామాబాద్ జిల్లా
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
రామ - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూల్
సత్యలక్ష్మి - అచ్చంపేట్
మనోహర్ - నారాయణపేట్
భువనేశ్వరి - ఐజా

నల్గొండ జిల్లా
తిరుమల- నల్గొండ
శ్రీనివాస- మిర్యాలగూడ
శ్రీనివాస- కోదాడ
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - దేవరకొండ
నవ్య - సూర్యాపేట్
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్

ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్ జిల్లా
గంగినేని - మెదక్
సాగర్ డీలక్స్ - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సితార - సంగారెడ్డి
యాదగిరి - గజ్వేల్

రంగారెడ్డి జిల్లా
శాంతామహల్ -తాండూర్ Fully Renovated 2K Digital Projection
శైలజా -వికారాబాద్
సాయికృష్ణ - పరిగి
లక్ష్మి - శంకర్‌పల్లి

రాయచూరు జిల్లా
పూర్ణిమ - రాయచూర్
శరణబసవేశ్వర-సింధనూర్
మల్లిఖార్జున - మాన్వి
పద్మావతి - కర్టగి

స్వప్న కాంప్లెక్స్ -కాటేదాన్ 11.15, 6.00, 9.00PM
రాఘవేంద్ర -మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
సంతోష్ - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.30, 2.30, 6.00, 9.00
నర్తకి - అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.15, 2.15, 6.15, 9.15
నాగేంద్ర- కర్మన్‌ఘాట్ 2.00, 3.00, 7.00, 10.00

అంబ - మెహదీపట్నం 11.30, 2.30, 6.30, 9.30
మెట్రో - బహదూర్‌పురా 11.30, 2.30, 6.30, 9.30
జ్యోతి - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
రంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
SVC మహాలక్ష్మి- కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ- అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సాయిపూజ- సూరారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
సెలెక్ట్- మచ్చబొల్లారం 12.00, 3.00, 7.00, 10.00

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS LLP

కడుపు నిండా తిండి..

- బాలికల విద్యకు మరింత ప్రోత్సాహం
- కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో మారిన మెనూ
- పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు నిర్ణయం
- ప్రతి రోజూ ఐదు సార్లు బలవర్ధక ఆహారం
- వారంలో రెండ్రోజులు మాంసాహారం
- ఒక్కొక్కరికీ 15రకాల వస్తువులతో పరిశుభ్రత కిట్
- విద్యార్థుల్లో హర్షం

(పెద్దపల్లి ప్రతినిధి, నమస్తే తెలంగాణ)
రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలలు(కేజీబీవీ), మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాల్లో ఒకే రకమైన మెనూ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పాఠశాలల్లో చదువుతున్న బాలికలు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని సంకల్పించిన ప్రభుత్వం ఈ నెల ఒకటి నుంచి ఆహార పట్టికలో అనేక మార్పులు చేసింది. కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో వసతి పొందుతున్న బాలికలకు ప్రతి రోజూ ఐదు సార్లు ఆహారం అందించే విధంగా మెనూను అమలు చేస్తున్నది. అల్పాహారం మొదలు మధ్యాహ్న, రాత్రి భోజనంలోనూ అనేక మార్పులు చేసింది. గతంలో అల్పాహారంలో ప్రతి రోజు కిచిడీ, బగారా రైస్ వంటివి ఇచ్చేవారు. మధ్యాహ్న భోజనంలో వారంలో ఒక రోజు మాత్రమే గుడ్డు ఇచ్చే వారు. 2, 4వ ఆదివారం మాత్రమే చికెన్ వడ్డించే వారు. నెలలో పరిమితంగా పండ్లు ఇచ్చే వారు. రాత్రి భోజనం కూడా పరిమితంగా ఉండేది. ఇపుడు పూర్తిగా మార్చిన మెనూతో నిరుపేద బాలికలకు మంచి ఆహారం అందుతున్నది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జిల్లాలోని 10కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో చదువుతున్న 1157మంది విద్యార్థులతో పాటు 7 మోడల్ స్కూల్స్‌లో చదువుతున్న 700మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతున్నది.



పౌష్టికాహారమే లక్ష్యం..

ప్రస్తుతం మారిన మెనూ ప్రకారం ప్రతీ రోజూ అల్పాహారంలో వారంలో మూడు రోజులు ఇడ్లీ, ఉప్మా, తడిపిన అటుకులు ఇస్తున్నారు. ఉదయం పాలు, నెలలో 8 రోజుల్లో బూస్ట్, హర్లిక్స్, బోర్నవిటా, మిగతా 22 రోజులు రాగి మాల్ట్ బెల్లంతో కలిపి ఇస్తున్నారు. బాలికల్లో రక్త హీనత, ఐరన్ లోపం లేకుండా ఈ ఆహారం అందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్న భోజనంలో ప్రతీ ఆదివారం, 2, 4వ బుధవారం మాంసాహారం ఉండేలా మెనూను రూపొందించారు. నెలలో 1, 2, 5వ ఆదివారాల్లో చికెన్, 2, 4వ ఆదివారం మటన్ పెట్టేలా మెనూలో పొందుపర్చారు. రాత్రి భోజనంలో ప్రధానంగా 2, 4వ బుధవారాలు చికెన్ వడ్డిస్తున్నారు. ఆదివారం బగారా రైస్ పెడుతున్నారు. ఆదివారం మినహా ప్రతి రోజూ భోజనంలో నెయ్యి వడ్డిస్తున్నారు. బుధవారం మినహా ప్రతి రోజు ఆహారంలో సీజనల్‌గా వచ్చే ఏదో ఒక పండును కూడా అందిస్తున్నారు. సోమ, మంగళ, గురు, శుక్ర వారంలో కోడి గుడ్డు ఇస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో వారంలో తోటకూర, పాలకూర, చుక్కకూర, మెంతి, గోంగూర వంటి ఏదో ఒక ఆకుకూర ప్రతి రోజూ ఉండేలా చూస్తున్నారు. ఆదివారం చికెన్, మటన్ తినని బాలికలకు కుర్మా వడిస్తున్నారు. అలాగే ప్రతీ రోజూ ఆలు, వంకాయ, బీట్‌రూట్, క్యారెట్, బెండ, బీర, దోస, పొట్ల వంటి కూరగాయల్లో ఏదో ఒకటి ఉండేలా చూస్తున్నారు. దీంతోపాటు ప్రతి రోజూ రసం, పెరుగు వడ్డిస్తున్నారు.

సాయంత్రం వేళ స్నాక్స్

ప్రతి రోజూ సాయంత్రం 4.30 గంటలకు ఉడికిన బఠానీలు, సెనగలు, పెసళ్లు, బొబ్బెర్లు, బోల్ పేలాలు, అటుకులు, పల్లిపట్టీలు స్నాక్స్‌గా అందిస్తున్నారు. ఇందులో కూడా మొదటి శనివారం గులాబ్‌జాం, రెండో శనివారం సేమియా పాయసం, 3వ శనివారం రవ్వ కేసరి (సిర), 4వ శనివారం ఫ్రూట్‌సలాడ్ అందిస్తున్నారు. ప్రతీ రోజూ సాయంత్రం టీ అందిస్తున్నారు. రాత్రి భోజనంలో ఎంత తిన్నవారికి అంత వడ్డిస్తున్నారు. రకరకాల కూరలు, నూరిన పచ్చడి, సాంబార్, మజ్జిగలో ఏదో ఒకటి వారంలో మళ్లీ రాకుండా అందిస్తున్నారు. రోజూ 150 మిల్లీలీటర్ల పాలు, 200 గ్రాముల ఆకు కూరలు, కూరగాయలు, 500 గ్రాముల అన్నం అందేలా చూస్తున్నారు. వారంలో ప్రతి బాలికకు 150 గ్రాముల చికెన్, 40 గ్రాముల మటన్ వడ్డిస్తున్నారు. జిల్లాలో 10కస్తూర్బా పాఠశాల్లో 1157 మంది, 7 మోడల్ స్కూల్స్‌లో చదువుతున్న 700మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగనున్నది.

15 రకాల కాస్మొటిక్ వస్తువులు

మెనూతోపాటు ఈ పాఠశాలల్లో చదివే ప్రతీ విద్యార్థినికి మూడు నెలలకోసారి 15 రకాల కాస్మొటిక్స్‌ను అందిస్తున్నారు. గతంలో ప్రతి విద్యార్థినికి నెలకు రూ.100 చొప్పున అందించేవారు. ఈ నగదును బాలికల తల్లిదండ్రుల పేరిట ఉన్న బ్యాంకు ఖాతాల్లో జమ చేసేవారు. అయితే వీటితో బాలికలకు అవసరమైన కాస్మొటిక్ వస్తువులు కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది కాదు. వీటిని తల్లిదండ్రులు వాడుకున్న సందర్భాలూ ఉన్నాయి. దీంతో ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకోసారి కాస్మొటిక్ కిట్స్ అందించాలని నిర్ణయించింది. బ్రాండెడ్ వస్తువులు అందిస్తున్నది. ఇందులో నాలుగు స్నానపు సబ్బులు, రెండు బట్టల సబ్బులు, 24 షాంపో ప్యాకెట్లు, 175 మిల్లీ లీటర్ల కొబ్బరి నూనె, 50 గ్రా ముల ఫేస్ పౌడర్, 100 గ్రాముల టూత్ పేస్ట్, ఒక బ్రష్, టంగీ క్లీనర్, దువ్వెన, బొట్టు బిల్లలు, రిబ్బెన్లు, హేర్ బాండ్స్, 18 షానిటరీ నాప్‌కిన్స్, దోమల నివారిని, హ్యాండ్ వాష్ ఉన్నాయి.

కేసీఆర్ సార్‌కు కృతజ్ఞతలు.



కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న మాకు కొత్త సంవత్సరం కానుకగా పౌష్టిహకారం తోకూడిన మంచిభోజనం అందిస్తున్న కేసీఆర్ సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. అన్ని గురుకులాల మాదిరిగానే తమకూ అమలు చేస్తున్న కొత్త ఆహార పట్టిక సంతృప్తికరంగా ఉంది. సర్కారుకు, కేసీఆర్ సార్‌కు ధన్యవాదములు.

- దొబిల అక్షిత, పదో తరగతి, కేజీబీవీ, కాల్వశ్రీరాంపూర్

బాధలు తప్పినయ్..



కస్తూర్బా పాఠశాలు, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థినులకు పౌష్టికాహారం అందించడం సంతోషంగా ఉంది. కొత్త మెనూతోపాటే 15రకాలతో కూడిన కాస్మోటిక్ కిట్లు సైతం బాగున్నాయి. ఇన్నాళ్లూ పడ్డ ఇబ్బందులన్నీ ఇప్పుడు తప్పినయ్. సర్కారుకు కృతజ్ఞతలు.

- సంపగి దివ్య, 9వ తరగతి, కాల్వశ్రీరాంపూర్

కేసీఆర్‌కు రుణపడి ఉంటారు



పౌష్టికాహారం అందిస్తున్న సీఎం కేసీఆర్ కు విద్యార్థులు రుణపడి ఉంటారు. గతంలో భోజనం చేయాలంటే ఇబ్బందిపడేవాళ్లం. ఇప్పుడు ప్రతి ఆదివారం చికెన్, మాటన్‌తో న్యాన్యమైన భోజనం అందిస్తున్నారు. ఇందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మధుకు కృత్తతలు.

- మల్లేపల్లి సురక్షిత, ముత్తారం కస్తూర్బా పాఠశాల

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న నాయకులు

రామగిరి: సావిత్రి బాయిపూలే జయంతిని పురస్కరించుకుని టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రత్నాపూర్ పంచాయతీ పరిధి రాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలు తోట రజితను సన్మానించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు గంటా వెంకటరమణారెడ్డి, పెద్దపల్లి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మూల్మూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలువా కప్పి సన్మానించారు. ఇక్కడ తోట్ల రాజ్ యాదవ్, కట్ట సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఒకరు

మంథని రూరల్: నాగారం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న కావటి శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకీ తీసుకున్నారు. నాగారంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించిన పోలీసులు రూ. 5వేల 800 విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు ఎస్ఐ ఉపేందర్ రావు తెలిపారు.

రెవెన్యూ గ్రామసభలు

మంథని రూరల్: రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రెండో విడత గ్రామ సభలను రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని నాగెపల్లి, స్వర్ణపల్లి ,విలోచవరం, మల్లెపల్లి, వెంకటాపూర్, ఆరెంద, పెద్ద ఓదాల, ఎక్లాస్‌పూర్‌లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట విడతలో వచ్చిన ఫిర్యాదులను చదివి వినిపించడంతో పాటు మరేమైనా ఫిర్యాదులు, దరఖాస్తులు ఉంటే చేసుకునే వీలుందని తాహసీల్దార్ సుధాకర్ తెలిపారు. ఇక్కడ డీటీ రమేశ్, ఆర్ అమృత్ కుమార్, సర్పంచులు గడ్డం ప్రమీళ, బండ లత, ఎరుకల శశికళ, అయిలి సత్యనారాయణ, తాడబోయిన విమల, నాగుల రాజయ్య, జంజర్ల పల్లవితో పాటు వీఆర్వోలు ఉన్నారు.

శివాలయంలో రుద్రాభిషేకం


కమాన్‌పూర్: స్థానిక చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో బుధవారం రుద్రాభిషేకం నిర్వహించారు. శివాలయం నిర్మించి అర్థశతాబ్దం పూర్తయిన సందర్భంగా ప్రధాన అర్చకుడు గడియారం సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ..

మంథని, నమస్తే తెలంగాణ: ఈ నెల 9నుంచి 20వరకు నిర్వహించే మార్కండేయ దీక్ష కరపత్రాన్ని పద్మశాలీ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బీముని వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. స్థానిక బ్రిల్లియంట్ టైలర్‌లో జిల్లా నాయకుడు చిలుక నర్సప్రసాతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బండారి సంతోష్, బండారి రాజేశం, బండారి మల్లయ్య, గుడిమల్ల కుమార్, బొద్దుల కొమురయ్య, పల్నాటి శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఉన్నతి

కమాన్‌పూర్: స్థానిక పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వెల్తూరి రమేశ్‌కు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ వరంగల్ రేంజ్ ఐజీ నాగిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా రమేశ్‌కు గోదావరిఖని టూటౌన్ సీఐ చిలుకూరి వెంకటేశ్వర్లు స్టార్స్ తొడిగారు.



రమేశ్‌కు స్టార్ తొడుగుతున్న సీఐ



విజేతలకు బహుమతి ఇస్తున్న ఏఎస్ఐ సత్యనారాయణ

విజేతలకు బహుమతి ప్రదానం

మంథని, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు పట్టణంలోని అక్షర స్కూల్ ఆవరణలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఏగోళపు కమల, ఏఎస్ఐ సత్యనారాయణ బహుమతులను ప్రదానం చేశారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించిన మంథని తార, ద్వితీయ బహుమతిని తనుగుల స్రవంతి, తృతీయ బహుమతిని సాధించిన రవల్య, ప్రోత్సాహక బహుమతిని సాధించిన ప్రవ్య, లావణ్య, తిరుమల, జలజ, రమ్యల కు బహుమతులను ప్రదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర అధ్యక్షుడు మేడగోని వెంకటేష్, ఎంపీటీసీ సంతోష్, బల్మూరి అనిత, బత్తుల విజయలక్ష్మి, సంజీవ్ పాల్గొన్నారు.

సమ్మక్క-సారక్క కమిటీ

ముత్తారం: ఖమ్మంపల్లి శివారులోని సందరెల్లి అడవిలో సమ్మక్క-సారలమ్మ ఉత్సవ కమిటీని గ్రామస్తులు బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముత్తారం గ్రామానికి చెందిన గొపగాని తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షులుగా బత్తుల రాము, మూగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా జక్కుల సదయ్య, ప్రచార కార్యదర్శిగా అక్కల నారాయణ, కోశాధికారిగా అధ్యక్షులుగా పొంచాల చక్రపాణి, తీర్థాల లక్ష్మయ్య, బండారి సుధాకర్, దుబాసి శ్రీనివాస్, పోలం చిరంజీవి, కోశాధికారిగా తాటి పాముల శంకర్, సభ్యులను ఎన్నుకున్నారు.

డీటీగా రమేశ్

రామగిరి : మండల రెవెన్యూ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్‌గా కర్మీకొండ రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు, రెవెన్యూ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంటా వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పల్లె ప్రతిమ, మూల్మూరి శ్రీనివాస్, ఎరుకల తిరుపతి, భానేష్, వీఆర్వోలు శంకర్, నాయిని చంద్రారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రికెట్ కిట్

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీఆర్‌ఎస్ నాయకులు బుధవారం క్రికెట్ కిట్ అందజేశారు. మన ఊరు – మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగాంగా పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఎమ్మెల్యే పుట్ట మధును తమకు క్రికెట్ కావాలని కోరారు. కాగా ఎమ్మెల్యే సూచన మేరకు టీఆర్‌ఎస్ నాయకులు క్రికెట్ కిట్‌ను విద్యార్థులకు అందజేశారు. ఇక్కడ మంథని ఎంపీటీసీ బండారి సమ్మయ్య, నాయకులు చిందం తిరుపతి, తొగరి నర్సయ్య, పులిపాక రాయలిగు ఉన్నారు.

సింగరేణి

ntnews.com ntpdpl.com

పల్లెల్లో మౌలిక వసతుల కల్పన

- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- మంథని ఎమ్మెల్యే పుట్ట మధు

యైటింక్లయిన్ కాలనీ : సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగంగా పల్లెల్లో మౌలిక వసతులు కల్పించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. 'మన ఊరు-మన ఎమ్మెల్యే' రెండోవిడుత కార్యక్రమం మూడోరోజు బుధవారం రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన శ్రీలంక షిర్కే, కుమారస్వామినగర్, కేకేనగర్‌లో పర్యటించారు. స్థానికులను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలు తన దృష్టికి తీసుకవచ్చిన సమస్యలను పరిష్కరించే బాధ్యత తనదేనని ప్రకటించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రజాసంక్షేమ ఫలాలు అందేలా చూస్తాననీ, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఆదరించి గెలిపించిన ప్రతి కుటుంబానికి, ప్రజలకు దగ్గరగా ఉంటా నని వివరించారు. సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలకు అండగా ఉంటూ వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నని తెలిపారు. ఎమ్మెల్యే నిధుల నుంచి శ్రీలంక షిర్కేలో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాన్నారు. జీఎంతో మాట్లాడి ఈ ప్రాంత సమస్యలపై చర్చించి పరిష్కరిస్తానని చెప్పారు. సింగరేణితోపాటు తన నిధులు మంజూరు చేసి పనులు చేయిస్తానని తెలిపారు. సుందిల్ల బ్యారేజీ నీటితో మంథని నియోజక వర్గాన్ని మరో కోన సీమగా తీర్చి దిద్దేందుకు ముందుకు సాగుతున్నా మని వివరించారు. ఈ బ్యారేజీ నీటితో ఈ ప్రాంత చెరువులు, కుంటలు నిండు కుండలా మారి రెండు పంటలు పండేలా నీటిని అందిస్తామని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే 'మన ఊరు-మన ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర ముత్యాలు గౌడ్, కందెం సురేశ్, కొండ్ర స్టాలిన్‌గౌడ్, జడ్పీ సభ్యుడు మేకల సంపత్‌యాదవ్, ఇనుగంటి రామారావు, ఇనగంటి భాస్కర్‌రావు, గొట్టె భూమయ్య, రామగిరి మండలాధ్యక్షుడు పూదరి సత్యనారాయణ్‌గౌడ్, దాసరి రాయలింగు, దుర్గం విశ్వనాథ్, వంశీ, సుంకరి విజయ్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్ట

రిటైర్డ్ ట్రేడ్స్‌మెన్స్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట 2 నూతనగనిలో విధులు నిర్వహించేందుకు రిటైర్డ్ ట్రేడ్స్‌మెన్ల నుంచి గని సూపర్ వైజర్ దరఖాస్తులు ఆహ్వానించారు. సింగరేణిలో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, పంపు ఆపరేటర్ కార్మికులు దినసరి వేతనంపై డ్యూటీ చేసేందుకు ఉత్సాహం ఉన్న వారు మొబైల్ 99491 93566 నంబరులో సంప్రదించాలని కోరారు. అర్హత, సీనియారిటీ ఉన్న కార్మికులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

విరమణ కార్మికులకు ఘన సన్మానం



కార్మికుడిని సన్మానిస్తున్న అధికారులు

యైటింక్లయిన్ కాలనీ : ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3లో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన కార్మికులను తోటి కార్మికులు, అధికారులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బుధవారం ఓల్డ్‌సైట్ ఆఫీస్, బేస్‌వర్క్‌షాప్‌లో విరమణ పొందిన ఎన్‌పీవీ ప్రసాదస్వామి (ఈపీ ఎలక్ట్రిషియన్), రజలీఖాన్ (ఎంవీ డ్రైవర్), ఇట్టవేన నర్సయ్య (ఎక్స్‌ప్లోజివ్ క్యారియర్), బూర్గుల శంకరయ్య (జనరల్ మజ్దూర్), ఎండీ కుతుబుద్దీన్ (మోటార్ మెకానిక్), తమ్మడబోయిన మల్లేశం (ఈపీ హెల్పర్)ను ఘనంగా సన్మానించి జ్ఞాపికతోపాటు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజినీర్ దుర్గాప్రసాద్, షావల్స్ సెక్షన్ ఇన్‌చార్జి సుజన్ మోహన్, సేఫ్టీ అధికారి రాముడు, బ్లాస్టింగు ఇన్‌చార్జి సంపత్ కుమార్, పంప్ సెక్షన్ ఇన్‌చార్జి మనోజ్‌కుమార్, బేస్ వర్క్‌షాప్ ఇంజినీర్ పి.పైడీశ్వర్, సంక్షేమాధికారి సునీల్ కుమార్, గుర్తింపు సంఘం నాయకులు కె. సంజీవయ్య, కె. శ్రీనివాస్ తదితరులున్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా చేసుకున్నారు. టీబీజీకేఎస్ నాయకులు, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే జయంతి రోజున మహిళా టీచర్స్ డేగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పులి మోహన్, మాదాసు రాంమ్మూర్తి, వడ్డేపల్లి శంకర్, గంగారపు లింగమూర్తి, నర్సయ్య, బడికెల కృష్ణ, పులిపాక శంకర్, రవికుమార్ తదితరులున్నారు.

పశు వైద్య శిబిరం

అంతర్గాం: ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లిలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 326 పశువులకు వివిధ రకాల పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో 200 పశువులకు టీకాలు, 30 పశువులకు గర్భధారణ పరీక్షలు, పలు పశువులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శశికళ, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, సీఎస్ఆర్ అధికారి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాడ నారాయణ రెడ్డి



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

అంతర్గాం: ప్రజల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి తెలిపారు. పక్షం రోజుల పాటు మండ లంలోని ఆయా గ్రామాల్లో చేపట్టనున్న కార్యక్రమాల్లో భాగంగా విలేజ్ అంతర్గాంలో కార్యకర్తలతో కలిసి పార్టీ గ్రామ కమిటీ సమావేశాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ కృషి చేస్తున్నారని వివరించారు. స్థానికంగా సాగునీటి కోసం సీఎంను ఒప్పించి ఎల్లంపల్లి వద్ద ₹90 కోట్లతో ఎత్తిపోతల పథకానికి కృషి చేశారనీ, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి విలేజ్ అంతర్గాం గ్రామానికే ₹కోటి 10 లక్షల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అర్సనపల్లి శ్రీనివాస్, సర్పంచ్ తమ్మనవేని పద్మ, వైస్ ఎంపీపీ కొదురుపాక పవన్, ఎంపీటీసీ సభ్యురాలు దర్ని హైమావతి, బాలసాని అంజయ్యగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ జూల లింగయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఆముల శ్రీనివాస్, దేవేందర్, సుభాష్, సంతోష్ గౌడ్, లాలు నాయక్, చింతల ప్రసన్న, సుబ్రహ్మణ్యం ఉన్నారు.

ఎస్సీ సెల్ డివిజన్ కమిటీల సమావేశం

జ్యోతినగర్: టీఆర్ఎస్ ఎస్సీ సెల్ 3,4,5,6,48 డివిజన్ కమిటీల సమావేశం బుధవారం ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టౌన్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి టీఆర్ఎస్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సత్యప్రసాద్ హాజరై కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్ల ఎస్సీ సెల్ కమిటీలతో వచ్చే నెలలో చేపట్టనున్న భారీ సన్నాహక సదస్సుపై ఆయన చర్చించారు. సమావేశంలో నీరటి శ్రీనివాస్, చెప్యాల రామారావు, శంకర్, స్వామి, రాజేందర్, జనగామ లింగయ్య, జూపాక పోచయ్య తదితరులున్నారు.

'సీఓసీ' కార్యవర్గం ఖరారు



మాట్లాడుతున్న సీఓసీ గౌరవ అధ్యక్షుడు అశోక్‌రావు

ఫెర్టిలైజర్‌సిటీ: చాంబర్ ఆఫ్ కామర్స్(సీఓసీ) వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి స్థాయి కార్యవర్గాన్ని బుధవారం ప్రకటించారు. ఈమేరకు గోదావరిఖని ఆర్కే గార్డెన్‌లో చేపట్టిన సమావేశంలో సీఓసీ గౌరవ అధ్యక్షుడు తూముల అశోక్ రావు కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా గోలి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లక్కం భిక్షపతి, కోశాధికారిగా గొర్ల గంగాధర్, ఉపాధ్యక్షులుగా... కో-ఆర్డినేటర్‌గా తోట వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెంట రాజేశ్, చంద్రశేఖర్, ప్రత్యేక ఆహ్వానితులుగా తానిపర్తి గోపాల్‌రావు, ముఖ్య సలహాదారులుగా సాగర్ రావు, ముచ్చకుర్తి చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా ముడతనపల్లి సారయ్య, శివశంకర్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, వీరస్వామి, రాజేశ్వరరావు, రెడ్డి భాస్కర్, గౌరవ సలహాదారులుగా పాత బాపు, సంయుక్త కార్యదర్శిగా అన్నల్‌దాస్ శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, కొలిపాక సంపత్‌ను నియమించినట్టు తెలిపారు. ఈ కార్యవర్గం 2018-19 రెండు సంవత్సరాలకు రామగుండం పారిశ్రామిక ప్రాంత వ్యాపారుల ఐక్యత, సంక్షేమం కోసం పని చేస్తుందని వివరించారు. భవిష్యత్‌లో మరిన్ని ప్రజా సంక్షేమ, సమాజహిత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.

సీహెచ్‌పీలో డైరెక్టర్ పర్యటన



అధికారులతో మాట్లాడుతున్న డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ : ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 సీహెచ్‌పీలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ఎం) శంకర్ బుధవారం పర్యటించారు. ఇందులో భాగంగా బొగ్గు రవాణా తీరును పరిశీలించారు. బొగ్గు రవాణాకు ఏలాంటి అంతరాయం లేకుండా రైల్వే ట్రాక్‌ను ఎప్పటికప్పుడు మరమ్మతు చేయించడంపై సంబంధిత అధికారులతో చర్చించాలని సూచించారు. వినియోగదారులకు సకాలంలో బొగ్గును రవాణా చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, అలాగే బొగ్గు నాణ్యత పెంచేలా మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట జీఎం విజయబాబు, సీహెచ్‌పీ సదానందం, ఎస్ఎస్ఓ జానకిరామారావు తదితరులున్నారు.

శిక్షణతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తాం

రామగిరి : మోటార్ డ్రైవింగ్‌లో శిక్షణతోపాటు అర్హులైన వారికి లైసెన్సులు ఇప్పిస్తామని ఆర్జీ-3 జీఎం రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ ప్రభావిత గ్రామాలకు చెందిన, కార్మికుల పిల్లల కోసం సేవా సమితి ఆధ్వర్యంలో సెంటినరీకాలనీ నిర్వహించనున్న మోటార్ డ్రైవింగ్ శిక్షణను ఆర్జీ -3 జీఎం బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి చెందిన 20 మంది యువకులను ఎంపిక చేసి వారికి డ్రైవింగ్‌లో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. సింగరేణి చుట్టు పక్కల గ్రామాలకు చెందిన యువకులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు టి. సుధాకర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, ధన్‌పాల్ శ్రీనివాస్, కావూరి మారుతి నాయకులు పీవీ రావు, ఉయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



శిక్షణకు జెండాను ఊపి ప్రారంభిస్తున్న జీఎం

ఏఎస్ఐగా పదోన్నతి

యైటింక్లయిన్ కాలనీ : గోదావరిఖని టూటౌన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న వంక రామలక్ష్మి ఏఎస్ఐగా పదోన్నతి లభించింది. బుధవారం టౌన్ సీఐ సీహెచ్ వెంకటేశ్వర్లు పదోన్నతి పొందిన రామలక్ష్మికి స్టార్స్ పెట్టి ప్రమోషన్ పత్రాలను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. 1991లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన ఆమె అంచెలంచెలుగా ఏఎస్ఐ పదోన్నతి పొందారు.



ఏఎస్ఐకి స్టార్స్ అందిస్తున్న సీఐ

రామగుండం

ntnews.com ntpdpl.com

రేపటి నుంచి మూడు రోజులు నీటి సరఫరా బంద్

రామగుండం కార్పొరేషన్: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో శుక్రవారం నుంచి ఆదివారం దాకా నీటి సరఫరా ఉండదని మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కమిషనర్ శ్రీనివాస్ రావు తెలిపారు. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా నిర్మాణాలతో ఈ అంతరాయం ఏర్పడుతున్నదని వివరించారు. నగరవాసులు గుర్తించి నీటిని నిలువ ఉంచుకోవడంతో పాటు పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

రెండో రోజుకు రిలే నిరాహార దీక్ష

అంతర్గాం: రాయదండిలోని చిలుకల రామేశ్వరాలయానికి చెందిన భూములను ఆలయ పూజారులు ఆక్రమించుకున్నారంటూ గ్రామస్తులు ఆలయ ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి రెండో రోజుకు చేరాయి. దీక్షకు సర్పంచ్ ఆముల శ్రీనివాస్‌తోపాటు టీడీపీ రాష్ట్ర నాయకులు కన్నూరి సతీశ్‌కుమార్, ముదుగంటి దామోదర్ రెడ్డి, పూదరి శ్రీనివాస్ హాజరై సంఘీభావం ప్రకటించారు. ఆలయ పూజారి కమ్మల నారాయణ శర్మ దీక్షా శిబిరానికి చేరుకొని తన ఆధీనంలో ఉన్న ఆలయానికి చెందిన భూమిని అప్పగించేందుకు సిద్ధమని తెలుపగా, తమకు రెవెన్యూ అధికారులే సర్వే చేసి ఆక్రమణకు గురైన ఆలయ భూమిని అప్పగించేవరకు అంగీకరించమని గ్రామస్తులు చెప్పారు. దీక్షలో కూర్చున్నవారిలో కే.విజయ, గుమ్ముల సుమలత, మేడి కృష్ణ, తోకల కుమార్, రాజయ్య, స్వరూప తదితరులున్నారు.

8న కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం

జ్యోతినగర్: ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 8న ఎన్టీపీసీలోని సాయి సేవా సమితి సామాజిక భవనంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం ఎన్టీపీసీలో కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పాటు చేసి విలేకరులతో మాట్లాడారు. కార్మికుల సమస్యలపై ఇప్పటి దాకా ఐదు సార్లు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. చివరగా 2014 ఆగస్టు 15తో చేసుకున్న అగ్రిమెంట్ కాలపరిమితి వచ్చే ఆగస్టుతో గడువు ముగియనుంద ని తెలిపారు. యాజమాన్యానికి చాప్టర్ ఆఫ్ డిమాండ్లను అందజేస్తామని వివరించారు. ఈ నేపథ్యంలోనే కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న, పెండింగ్ సమస్యలపై నేరుగా కార్మికులతో చర్చించి వారి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. సాయి సామాజిక భవనంలో చేపట్టనున్న సమావేశానికి కార్మికులందరూ తరలి రావాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, ఐఎఫ్ టీయూ, గోదావరి ఏరియా ఎన్టీపీసీ లేబర్ యూనియన్ అనుబంధ సంఘాల నాయ కులు నాంసాని శంకర్, గీట్ల లక్ష్మణ్, ఆర్ లక్ష్మణ్, చిలుక శంకర్, సత్యనారాయణరెడ్డి, పొన్నం తిరుపతి, స్వామి, రాజేశం, మనోహర్‌రావు, రాయమల్లు తదితరులున్నారు.

వ్యాయామ ఉపాధ్యాయురాలికి సన్మానం


హారికకు ప్రశంసాపత్రం ఇస్తున్న డీఈఓ

పాలకుర్తి: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జయ్యారం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎల్.హారికను సన్మానించి, షీల్డ్, ప్రశంసా పత్రం అందజేశారు. పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దిన హారికను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. హెచ్‌ఎం ప్రదీప్, ఉపాధ్యాయు లు, ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

చిలకలయ్యగుడిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

జ్యోతినగర్: భీమునిపట్నం చిలుకలయ్యగుడి(సీతారామచంద్ర స్వామి) వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 7వ తేదీ దాకా ఉత్సవాలు కొనసాగుతాయని అర్చకుడు గోవర్ధన సీతారామాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెప్యాల రామారావు, కమిటీ సభ్యులు కేశవరావు, మాధవరావు, వెంకటరామారావు, చెప్యాల శరత్‌రావు, సతీశ్‌రావు, రావికంటి ఈశ్వర్, శ్రీరామరావు, విఠల్‌రావు, సత్యనారాయణరావు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

యైటింక్లయిన్ కాలనీ : బాధిత కుటుంబానికి కేవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ సభ్యులు చేయూతను ఇచ్చారు. 40వ డివిజన్‌లో నివాసముంటున్న ఇ. సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.మూడువేల విలువైన సామగ్రి, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో వాసాల రమేశ్, ఆరిఫ్, ఎండీ గఫూర్, శంకర్, అనిల్, నరేశ్, సాయి, కృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో ముందుకెళ్లాలి

- మహిళా సంక్షేమ శాఖ రెండు జిల్లాల ఆర్గనైజర్ విజయారెడ్డి


నివాళులర్పిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు


ర్యాలీలో మూలవిజయారెడ్డి, షమీమ్‌సుల్తానా, అపర్ణ

రామగుండంరూరల్: సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలందరూ ముందుకెళ్లాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రెండు జిల్లాల ఆర్గనైజర్ మూల విజయారెడ్డి పిలుపునిచ్చారు. రామగుండంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ సంస్థ, గురుకుల పాఠశాలల పూర్వవిద్యార్థులు భారీ ర్యాలీ తీశారు. జిల్లా స్వేరోస్ మహిళా విభాగం సభ్యురాలు సుమలత ఆధ్వర్యంలో విద్యార్థులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి గురుకుల పాఠశాల దాకా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షమీమ్‌సుల్తానా, ప్రిన్సిపాల్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని టౌన్ : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కళ్యాణ్‌నగర్‌లోని గాంధీ మహిళా డిగ్రీ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత జడ్పీ సభ్యురాలు కందుల సంధ్యారాణి, ప్రిన్సిపాల్ కవితను బీసీ విద్యార్థి సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మండల రమేశ్, పల్లెర్ల రమేశ్, రాము, ఇజ్జగిరి మనోజ, బోనాల వంశీ, క్రాంతి, నగేష్, కాంపెల్లి సతీశ్, మైస రాజేశ్, బొంకురి మధు, పెద్దెల్లి ప్రకాశ్, చంద్రమౌళి, కనుకయ్య, లక్ష్మణ్, రవికుమార్, బాపు, అలాగే అఖిల భారత విద్యార్థి సమాఖ్య రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో గౌతం గోవర్ధన్, గోసిక పవన్, సుద్దాల అనురాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆదరణ ఆశ్రమంలోని పిల్లల మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, తిప్పని రాజేందర్, అందె సదానందం, ఆవుల రాజేశ్, తోట హరీశ్, తోకల రమేశ్, సాయికృష్ణ, శరత్, వకుళా, చిట్టవేణి వేణు, బండి వెంకటేశ్, ప్రతాప్, కనకయ్య, శ్రావణ్, మున్నా, రమేశ్, లక్ష్మణ్ తదితరులున్నారు.

అంతర్గాం: కుందనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు చేపట్టగా, జడ్పీ సభ్యురాలు హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల సరస్వతి, హెచ్‌ఎం కవిత, స్వరూప, టీఆర్‌ఎస్ నాయకుల కందుల పోశం, మేకల మైసయ్య, చిలుక శ్రీనివాస్, ప్రవీణ్, కుమార్, మహేశ్, గుండు రాజు, రమాకాంత్, భరత్ తదితరులున్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీలోని విశ్వభారతి పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా చేపట్టారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, జిల్లా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెద్దంపేట శంకర్ కార్యక్రమానికి హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, ప్రధానోపాధ్యాయుడు తిరుపతిగౌడ్ ఉన్నారు.

యైటింక్లయిన్ కాలనీ : తెలంగాణ చౌరస్తాలో టీఆర్‌ఎస్వీ నాయకుడు పులి రాకేశ్ అధ్యక్షతన సావిత్రిబాయి జయంతిని డీఏవీ శాంతినికేతన్‌లో చేపట్టగా, డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్ హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. 39వ డివిజన్ న్యూమారేడుపాక ప్రభుత్వ పాఠశాలలో బీసీ విద్యార్థి అధ్యక్షుడు తాళ్ల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టగా, కార్పొరేటర్ సోమారపు లావణ్య హాజరై సావిత్రి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల్పరించారు. హనుమాన్‌నగర్‌లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమానికి గోదావరిఖని టూటౌన్ సీఐ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ లావణ్య హాజరై సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఉత్తమ ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, దుర్గం రాజేశం, కొమ్ముగట్టయ్య, కే. రాజయ్య, మేడి సదానందం, వలీయొద్దీన్, కుమార్ నాయక్, రమేశ్‌నాయక్, కరుణాకర్, ముస్కే శ్రీను, డీఏవీ కరస్పాండెంట్ పాపిరెడ్డి, గొడుగు రమేశ్, శ్రీలతగౌడ్, నీలారపు సదానందం, బోయిని అనిల్, తోట అనురాగ్, బూతగడ్డల క్రాంతి, కాసిపేట రాజు, మహేశ్, యాదగిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ఫెర్టిలైజర్‌సిటీ: ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మహేశ్వరి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రమీల, ఐద్వా నాయకురాలు లావణ్య, లలిత, రమణ, నాగమణి, రఘుపతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వేడుకలు చేపట్టారు. ఇక్కడ జిల్లా కన్వీనర్ వేల్పుల కుమారస్వామి, న్యాయవాది వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు పద్మ, రవీందర్, రాము, సావిత్రి, అనుపమ ఉన్నారు.

డీటీఎఫ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీటీఎఫ్ నేత రామ స్వామి అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమంలో ఎంఈఓ భవాని, జిల్లా ప్రణాళిక మండలి సభ్యురాలు సోమారపు లావణ్య, కార్పొరేటర్ స్వప్న, టీఆర్‌ఎస్వై నాయకులు అరుణ కుమార్, నాయకులు మొహినొద్దీన్, కిరణ్‌కుమార్, చంద్రశేఖర్, స్వరూప్ చంద్, లక్ష్మణ్, ప్రశాంత్, సంపత్, సమ్మయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: కన్నాల ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలదండవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణగౌడ్, జిల్లా సైన్స్ అధికారి రవినందన్‌రావు, ఉపాధ్యాయులు సదానందం, సుధాకర్, శ్రీనివాస్, సరేందర్, స్వర్ణలత, సలోమి, సుజాత, శ్రీధర్, సురేందర్, రాంచంద్రారెడ్డి తదితరులున్నారు.


నివాళులర్పిస్తున్న జడ్పీ సభ్యురాలు

ఆశ్రమానికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందిస్తున్న శ్యామ్

గోదావరిఖని టౌన్ : జీఎం కాలనీలోని అమ్మ పరివార్ ఆశ్రమంలోని అనాథ పిల్లలకు యైటింక్లయిన్ కాలనీకి చెందిన సుంకరి శ్యామ్, స్రవంతి దంపతులు రూ. ఐదువేలను బుధవారం అందజేశారు. ఆశ్రమ నిర్వాహకుడు మంద నాగరాజుకు ఇచ్చారు. కార్యక్ర మంలో కుటుంబ సభ్యులు సుంకరి నాగమణి, యశ్వంత్, వంగ అనిల్‌కుమర్, గుండాసు సంజీవ్, శ్యామ్ తదితరులున్నారు.

జన్మదిన వేడుకలు

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం రామారావుపల్లెకు చెందిన నరేశ్, లక్ష్మి దంపతుల కొడుకు అద్విత్ జన్మదినాన్ని అనాథ పిల్లల మధ్య ఘనంగా చేసుకున్నారు. బుధవారం గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ ఆశ్రమంలోని పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్, సాగర్, అనిల్, ఆశ్రమ వ్యవస్థాపకులు పోచంపల్లి రాజయ్య, భూలక్ష్మి, ప్రసాద్ తదితరులున్నారు.

చెత్త వినియోగపరిస్తే ఒక ఆర్థిక వనరు


ప్రజలకు అవగాహన కల్పిస్తున కమిషనర్

రామగుండం కార్పొరేషన్ : చెత్తను సరిగా వినియోగపరిస్తే ఒక ఆర్థిక వనరు అవుతుందని కమిషనర్ బోనగిరి శ్రీనివాస్‌రావు వివరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ పరిధి 13వ డివిజన్ విద్యానగర్‌లో కార్పొరేటర్ చిట్టూరి రాజమణి, మెప్మా, పారిశుధ్య విభాగం సిబ్బందితో కలిసి బుధవారం స్ట్రీట్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొడి చెత్తను కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా స్క్రాప్ దుకాణ యజమానులకు పలు సూచనలు చేశామని వివరించారు. వారు వారంలో ఒక రోజు వచ్చి ఆ పొడి చెత్తను కొనుగోలు చేస్తారని తెలిపారు. వారు కిలోకు రూ. 2 కొనుగోలు చేస్తారని చెప్పారు. అలాగే ఆ పొడి చెత్తను వారం రోజులు తమ వద్దనే నిలువ ఉంచుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ పొడి చెత్త ద్వారా రోగాలు ప్రబలే అవకాశం ఏమీ ఉండదని ప్రజలకు తెలిపారు. తమ ఇల్లు, ఇంటి ఆవరణలో పోగవుతున్న తడి చెత్తను రోజూ వచ్చే రిక్షా కార్మికులకు అందజేయాలని సూచించారు. దీంతో నగరపాలక సంస్థ ఎరువుల తయారీ కోసం వాటిని ఉపయోగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పారిశుధ్య అధికారులు కిశోర్‌కుమార్, ఆడెపు శ్రీనివాస్, మెప్మా సీవో శమంతకమణి తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పాలీహౌస్‌ల ద్వారా అధిక లాభాలు
- డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అధికారి ఎల్ వెంకట్‌రాంరెడ్డి
- గట్టెపల్లి పాలీహౌస్ సందర్శన



పాలీహౌస్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ఎల్ వెంకట్‌రాంరెడ్డి,నాయకులు,అధికారులు

సుల్తానాబాద్ రూరల్: రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అధికారి,(హార్టికల్చర్ కమిషనర్) ఎల్ వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ వారి ఆర్థిక సహాయంతో మండలంలోని గట్టెపల్లి గ్రామంలోని ఏర్పాటు చేసిన పాలీహౌస్‌ను బుధవారం డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అధికారి,(హార్టికల్చర్ కమిషనర్) ఎల్ వెంకట్‌రాంరెడ్డి సందర్శించారు. కూరగాయలు, పండ్ల సాగు విధాన్నాని పరిశీలించారు. రైతు తెలుకుంట్ల సుగుణాకర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 24 గంటల విద్యుత్ సరాఫరా చేయడం తెలంగాణ రైతులకు వరమన్నారు. రైతులు ముఖ్యంగా పాలీహౌస్‌లపై దృష్టి సారిస్తే అధిక దిగుబడులతో పాటు లాభాలు ఎక్కువగా వస్తాయన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు ఎక్కడా లేనివిధంగా మండలంలో విరివిగా గోదాంలను నిర్మించినట్లు చెప్పారు. కృష్ణా –గోదావరి నదుల మధ్య ఉన్న తెలంగాణకు ప్రతి ఎకరానికి సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ చేయించిందన్నారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా బోరు బావులను మరమ్మతులు చేయించేందుకు ప్రభుత్వం బీసీలకు 90 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. సాగులో ఉన్న రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ , భూమి వివరాలతో సమీపంలోని మీ సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా ఉద్యాన, పట్టు పరిశమ అధికారి దేవేందర్, అధికారులు మధుసూధన్, జ్యోతి, శ్రీకాంత్, బండారి శ్రీనివాస్, మహేశ్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ ఇంతియాస్‌హల్లి, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సూపర్‌వైజర్ సాగర్ రెడ్డి, నాయకులు అరుణ్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లా మహిళాపుట్‌బాల్ జట్టు ఎంపిక



జట్టుతో జడ్పీటీసీ కందులసంధ్యారాణి, సెలక్షన్ కమిటీ సభ్యులు, మహిళా సీనియర్ పుట్‌బాల్ మీట్ ప్రారంభిస్తున్న జడ్పీటీసీ కందులసంధ్యారాణి



రామగుండం రూరల్: పట్టణంలోని రామశక్తి క్రీడామైదానంలో బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళాపుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. ఈనెల 9 నుంచి 12 వరకు నిజామాబాద్‌లో జరుగనున్న తెలంగాణ పుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్ మహిళా పుట్‌బాల్ జట్టును ఎంపిక చేశారు. కార్యక్రమంలో పుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుల పోచం, సెక్రెటరీ డబ్లు గణపతి, వైస్‌ప్రెసిడెంట్ నాయుడు, కోశాధికారి సామల సత్యనారాయణ, జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, సభ్యులు బి. శ్రీనివాస్, నర్సింగ్, శివ, వసీమ్ అలీ, అన్వేష్, చాంద్‌పాష, పీఈటీ నక్క శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి రైతుల క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

రైతుల మేలుకోరి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు గాను తెలంగాణ జాగృతి పాలకుర్తి మండల అధ్యక్షుడు మాదాసు అరవింద్ ఆధ్వర్యంలో మహిళారైతులు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వ్యవసాయపనులు చేసుకుంటున్న మహిళారైతులు పొలంవద్దనే సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. **-పాలకుర్తి**



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్

స్విమ్మింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

జ్యోతినగర్: కరీంనగర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ఎన్టీపీసీ టీటీఎస్‌లోని సచ్‌దేవ స్కూ ల్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థి ఎల్. అనుదీప్ అత్యంత ప్రతిభ చూపి, రెండు కాంస్య పతకాలు గెలుపొందాడు. జూనియర్ విభాగంలో 100మీటర్ల ఫ్రీస్టైల్ పోటీల్లో కాంస్యం, 4X50 మీటర్ల మెడ్‌లే రిలే పోటీల్లో కూడా కాంస్య పతకం గెలిచాడు. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞానచంద్, ప్రధానోపాధ్యాయురాలు ఆరంజ్యోతి అనుదీప్‌ను అభినందించారు.

రెండు వేల క్యూసెక్కులు విడుదల చేయాలి

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల ఆయకట్టుకు రెండు వేల క్యూసెక్కులు విడుదల చేయాలని ఎస్సారెస్పీ సీఈ శంకర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. బుధవారం ఎల్‌ఎండీ కాలనీలోని సీఈ కార్యాలయంలో ఆయన సీఈని కలిసి నీటి విడుదలపై చర్చించారు. డీ-83, డీ-86 కాలువలకు ప్రస్తుతం 800 క్యూసెక్కుల కంటే ఎక్కువ రావడం లేదనీ, రెండువేల క్యూసెక్కులు విడుదల చేస్తేనే ఆయకట్టు రైతులకు నీరు అందుతుందని తెలిపారు. కాకతీయ కాలువలకు రైతులు మోటార్లు బిగించి నీరు తరలిస్తున్నారనీ, దీంతో చివరి ఆయకట్టు రైతులకు నీరందడం లేదని సీఈ చెప్పారు. చివరి ఆయకట్టు రైతులకు నీరందేలా తాము చర్యలు తీసుకుంటామని సీఈ పేర్కొన్నారు.



